మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



శ్రీ చండికా దేవి ఆలయం సెక్టార్-4, ఎంవీపీ కాలనీ,
(ఉషార కోట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనుక) దర్శించండి
సెల్: 9948792922

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 270 విశాఖపట్నం, 17 ఆగస్టు 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## సులభతర విధానాల వల్లే రాష్ట్రంలో పారిశ్రామిక పురోగతి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సులభతర విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహం ఫలితంగానే రాష్ట్రంలో గత మూడేళ్లలో పారిశ్రామిక రంగంలో పురోగతి సాధించగలిగామని ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మూడేళ్ల కాలంలో అనేక కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాయని, వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా మూడేళ్ల నుంచి రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంటుందని గుర్తు చేశారు. జపాన్ గ్రూప్‌నకు చెందిన యోక హెూమా కంపెనీ అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో రూ.1250 కోట్లతో నెలకొల్పిన టైర్ల కంపెనీ ఫస్ట్ ఫేజ్ యూనిట్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. అదే కంపెనీకి చెందిన రెండో దశ పనులతో పాటు మరో ఎనిమిది కంపెనీల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.విశాఖపట్నం విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలిక్టాప్టర్ ద్వారా యోకహెూమా యూనిట్ ప్రాంతానికి చేరుకున్నారు. ముందుగా టైర్ల పరిశ్రమ లోపల ప్రొడక్షన్ యూనిట్‌ను సందర్శించారు. ఈ క్రమంలో ఆయన నూతనంగా ఉత్పత్తి చేసిన టైర్‌పై ప్రారంభోత్సవానికి సూచకంగా సంతకం చేశారు.

అనంతరం యూనిట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. గత మూడేళ్లలో రాష్ట్రంలో జరిగిన పారిశ్రామిక అభివృద్ధి గురించి వివరించారు. ప్రభుత్వం అన్ని సమయాల్లో పారిశ్రామిక వేత్తలకు తోడుగా ఉంటుందని పేర్కొన్నారు. ఇక్కడ అనుసరిస్తున్న విధానాల వల్ల చాలా కంపెనీలు రాష్ట్రం వైపు చూస్తున్నాయని, పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నాయని గుర్తు చేశారు. మనం అందిస్తున్న ప్రోత్సాహం వల్లే యోకహెూమా కంపెనీ రెండో యూనిట్ పెట్టడానికి ఆసక్తి కనబరిచిందని పేర్కొన్నారు. అదానీ డేటా సెంటర్‌కు కూడా వచ్చే నెలలో విశాఖలో శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. పరిశ్రమలు రావటంతోనే సరికాదని వాటిని కాపాడుకునే బాధ్యత కూడా మనమే తీసుకోవాలని స్థానికులను ఉద్దేశించి అన్నారు. ఏవైనా సమస్యలు వస్తే.. సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

మనమిచ్చే ప్రోత్సాహం, మద్దతు కారణంగా యోకహెూమా కంపెనీ రెండో దశకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. రెండో దశ పనులు సరిగ్గా 12 నెలల్లోనే ఆగస్టు 2023లోగా పూర్తి చేసేందుకు యాజమాన్యం చర్యలు ప్రారంభించిందని గుర్తు చేశారు. తొలిదశలో రూ.1250 కోట్లతో దాదాపు 1200 మందికి ఉద్యోగాలు ఇక్కడే కల్పించారని రెండో దశ పనులు ద్వారా మరో 800 మందికి ఉపాధి లభించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**స్థానిక యువతకు ఉద్యోగవకాశాలు..** పరిశ్రమల్లో 75 శాతం స్థానిక యువతకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చట్టం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఆయా కంపెనీల నియమ, నిబంధనలకు లోబడి అర్హతులున్న స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వాలనే నిబంధనను తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఇక నుంచి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబయే కంపెనీలు స్థానిక యువతకు ఉద్యోగవకాశాలు కల్పిస్తాయని స్పష్టం చేశారు. ఈ మూడేళ్లలో రూ.39 వేల కోట్ల పెట్టుబడితో అతిభారీ, భారీ పరిశ్రమల విభాగంలో 98 పరిశ్రమలను నెలకొల్పగలిగామని పేర్కొన్నారు. వీటి ద్వారా 60 వేల

(మిగతా 2లో)

## ప్రతి రైతు ఇ- క్రాప్ నమోదు చేయించుకోవాలి



**విజయనగరం:** ప్రతి రైతు తన పంటను ఇ.క్రాప్ లో నమోదు చేసుకోవాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు. ఈ -క్రాప్ నమోదు చేయించుకోనందువల్ల రైతులు ఎంతో నష్టపోతారని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టానికి గురైనా, పంట ఉత్పత్తులు విక్రయించి మద్దతు ధర పొందాలన్నా ఈ. క్రాప్ నమోదు అవసరమనీ చెప్పారు. చీపురుపల్లి మండలంలో మంత్రి బొత్స సత్యనారాయణ మంగళవారం పర్యటించారు. కరకాం లో రూ.40 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని, రూ.23 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని మంత్రి ప్రారంభించారు. పి.కె.పాలవలస పంచాయితీ బైరెడ్డి పేటలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని మంత్రి ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.సూర్యకుమారి తదితరులతో కలసి మంత్రి కరకాంలో గ్రామసభ నిర్వహించి గ్రామంలో సచివాలయం ద్వారా అందుతున్న సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. దాదాపు రెండు గంటల పాటు నిర్వహించిన గ్రామసభలో సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందిస్తున్న సేవలు, అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. రేషన్ కార్డులో చనిపోయిన భర్త పేరు తొలగించి వితంతువులకు వచ్చే జనవరి నుంచి ఫించన్ మంజూరు చేయాలని గ్రామ కార్యదర్శికి ఆదేశించారు. గ్రామంలో ఏ.ఎన్.ఎం. ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై తెలుసుకున్నారు. గర్భిణీలు, బాలింతలకు అంగన్‌వాడి కేంద్రం ద్వారా పోషకాహారం అందుతున్న తీరుపై ఆరా తీశారు.

మహిళా పోలీస్ వ్యవస్థను గ్రామ స్థాయిలో ప్రవేశ పెట్టిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు రక్షణ కల్పించేందుకే ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు.

కరకాంలో టీచర్లు సక్రమంగా పనిచేయడం లేదని పేర్కొంటూ పలువురు గ్రామస్థులు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. ముగ్గురు టీచర్లు సరిగా పనిచేయని కారణంగా ఈ ఏడాది 30 మంది ఇక్కడి పాఠశాల నుంచి వేరేచోటికి మారిపోయారని తెలిపారు. దీనిపై మంత్రి ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఆ

(మిగతా 2లో)

## నైపుణ్యాలతో యువతను సుసంపన్నం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నైపుణ్యాలతో యువతను సుసంపన్నం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ రసాయన శాస్త్ర విభాగం సమావేశ మందిరంలో ఏయూ, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, ఎన్‌సిఇఆర్‌టి సంయుక్తంగా నేషనల్ కరికులం ఫ్రేమ్‌వర్క్ అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాల స్థాయినుంచి నైపుణ్యాలు, క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేటి సమాజం మార్కులు కొలమానంగా మారిపోయిందని, అభ్యసనంలో ఆనందం పొందే విధానం ఉండాలన్నారు.

సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య టి.వి కట్టిమని మాట్లాడుతూ ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని, విద్యార్థికి ఉపయుక్తంగా ఉండాలన్నారు. సమాజం కేంద్రంగా చేసుకునే విద్యను అందించాలన్నారు.

ఆర్ఐఇ,ఎన్‌సిఇఆర్‌టి మైసూరు ప్రిన్సిపాల్ ఆచార్య వై.శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యలో నాణ్యత పెంపొందించడం ఎంతో ప్రధానమన్నారు. గ్లోబల్ సిటిజన్స్‌గా నేటి తరాన్ని తయారు చేయాలని, దీనికి అవసరమైన నైపుణ్యాలు, సామర్ధ్యాలు వారిలో పెంపొందించడం అవసరమన్నారు. వొకేషనల్ ఎడ్యుకేషన్ ప్రతీ విద్యార్థికి అవసరమన్నారు. పాఠశాల స్థాయి నుంచి మల్టీడిసిప్లినరీ విధానం అమలులోకి వచ్చిందన్నారు.

విద్యాభారతి నేషనల్ ప్రెసిడెంట్ డి.రామ క్రిష్ణ రావు మాట్లాడుతూ 2030నాటికి అందరికీ నాణ్యమైన విద్య అందించడం దీని లక్ష్యమన్నారు. దేశంలో 1.5కోట్ల మంది అధ్యాపకులకు నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. దేశవ్యాప్తంగా 40 కోట్ల మంది విద్యార్థులు ఉన్నారన్నారు.భారత్‌ను గ్లోబల్ సూపర్ పవర్‌గా నిలిపే విద్య నేటి తరానికి అదించడం అవసరమన్నారు.

కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, మాజీ వీసీలు ఆచార్య పి.జార్జి విక్టర్, జి.నాగేశ్వర రావు, ఆర్.సుదర్శన రావు, కె.రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## అనూహ్య పరిణామం: సీఎం వద్దే హెూం



**పాట్నా:** బిహార్‌లో కొత్త మంత్రివర్గం కొలువుదీరింది. ఏకంగా 33 మంత్రులు ఈ ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ ఫగు చౌహాన్.. వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌కూ మంత్రివర్గంలో చోటు దక్కింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నితీష్ కుమార్, తేజస్వి యాదవ్, జనతా దళ్ (యునైటెడ్), రాష్ట్రీయ జనతాదళ్ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

ప్రమాణ స్వీకారం చేసిన కొన్ని గంటల్లోనే వారికి శాఖలను కేటాయించారు నితీష్ కుమార్. దీనికి సంబంధించిన ఉత్తర్వులు సాధారణ పరిపాలన మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. కేబినెట్‌లో అత్యంత కీలకమైన హెూం మంత్రిత్వ శాఖను నితీష్ కుమార్ తన వద్దే అట్టి పెట్టుకున్నారు. దీన్ని ఎవరికీ కేటాయించలేదు. ఆయనే స్వయంగా దీన్ని పర్యవేక్షిస్తారు.

ముఖ్యమంత్రి తరువాత ఈ స్థాయి ప్రాధాన్యత ఉన్న పోర్ట్‌ఫోలియో కావడం వల్ల దీన్ని మిత్రపక్షం ఆర్జేడీకి కేటాయిస్తారనే ప్రచారం జరిగినప్పటికీ.. అనూహ్యంగా ఆ శాఖను నితీష్ కుమార్ తన వద్దే ఉంచుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సాధారణ పరిపాలన,

(మిగతా 2లో)

## ఏపీతోపాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో 24 గంటల్లో భారీ వర్షాలు



**న్యూఢిల్లీ:** దేశంలోని పలు రాష్ట్రాల్లో రేపట్నుంచి మళ్లీ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఆగస్టు 17 నుంచి తూర్పు ఉత్తరప్రదేశ్,బీహార్‌లోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

గంగా పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ ప్రాంతాలపై కూడా లోతైన అల్పపీడనం తుఫాను ప్రసరణ ఉందని వాతావరణ కార్యాలయం ఇంతకు ముందు పేర్కొంది. 'ఆగస్టు 17 నుంచి తూర్పు ఉత్తరప్రదేశ్ ప్రాంతాలు, బీహార్‌లోని ఏకాంత ప్రదేశాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది'' అని వాతావరణ తెలిపింది.

రుతుపవనాల ద్రోణి ఈ వారం మొదటి అర్ధభాగంలో (ఆగస్టు 18-24) దాని సాధారణ స్థితికి ఉత్తరంగా ఉండే అవకాశం ఉందని, ఆ తర్వాత క్రమంగా దక్షిణం వైపుకు మారవచ్చని వాతావరణ శాఖ తెలిపింది.

"వారంలో చాలా రోజులలో వాయువ్య,

(మిగతా 2లో)

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)
ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718
మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.
ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.
అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.
సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.
లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.
పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.
24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.
వివరములకు సంప్రదించండి.
9393949345, 8247526179

## (మొదటి పేజీ తరువాయిలు)

### సులభతర విధానాల వల్లే రాష్ట్రంలో పారిశ్రామిక పురోగతి

మందికి ఉద్యోగాలు లభించాయని చెప్పారు. మరో 31 వేల ఎంఎస్ఎంఈలను కూడా రూ.8285 కోట్లతో ఏర్పాటు చేశామని, 1.98 లక్షల మందికి ఉపాధి లభించిందని పేర్కొన్నారు. రాబోయే ఒకటి రెండేళ్లలో మరో 56 అతిభారీ, భారీ పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ఏళ్ల తరబడి పేరుకుపోయిన పరిశ్రమల ప్రోత్సాహకాలను పునరుద్ధరించామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఈ నిర్ణయం ద్వారా లక్షకు పైగా ఎంఎస్ఎంఈలకు మేలు చేకూరిందని, పదిలక్షల మందికి ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు. అలాగే ఎగుమతుల్లో కూడా రాష్ట్రం మంచి పురోగతి సాధించిందని చెప్పారు. పోర్టులు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విశాఖ- చెన్నై, చెన్నై-బెంగుళూరు, హైదరాబాద్-బెంగుళూరు కారిడర్‌లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే రాష్ట్రంలో మరింత ప్రగతి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఆదిత్యా బిర్లా, అదానీ గ్రూప్ వాళ్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు.

అనంతరం యోకహోమా కంపెనీ కౌన్సిల్ జనరల్ తాజా మాసా యుకీసన్, సీఈవోలు నితిన్ మంత్రి, అనిల్ గుప్తాలు మాట్లాడుతూ కంపెనీ నియమ నిబంధనలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం గురించి మాట్లాడారు. పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, స్థానిక ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తి రాజు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, సాధించిన ప్రగతి గురించి మాట్లాడారు.

**ఎనిమిది కంపెనీలకు శంకుస్థాపన**

కార్యక్రమంలో భాగంగా రూ.816 కోట్లతో ఏర్పాటు కానున్న ఏటీసీ టైర్స్ ఏపీ ప్రేవేట్ లిమిటెడ్ సెకండ్ ఫేజ్ పనులకు, రూ.202 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న మెస్సర్స్ పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పనులకు, రూ.185 కోట్లతో ఏర్పాటు కానున్న మేఘా ఫ్రూట్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పనులకు, రూ.145 కోట్లతో ఏర్పాటు కానున్న మెస్సర్స్ ఐనాక్స్ ఎయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పనులకు, రూ.125 కోట్లతో ఏర్పాటు కానున్న మెస్సర్స్ ఆప్టిమస్ డ్రగ్స్ ప్రేవేట్ లిమిటెడ్ పనులకు, రూ.107 కోట్లతో ఏర్పాటు కానున్న విన్ విన్ స్పెషాలిటీ ఇన్సులేటర్స్ లిమిటెడ్ పనులకు, అలాగే రూ.82 కోట్లతో ఏర్పాటు కానున్న సైనాప్టిక్స్ ల్యాబ్స్ ప్రేవేట్ లిమిటెడ్ పనులకు, రూ.87 కోట్లతో ఏర్పాటు కానున్న స్టైరాక్స్ లైఫ్‌సైన్సెస్ ప్రేవేట్ లిమిటెడ్ పనులకు, రూ.68 కోట్లతో ఏర్పాటు కానున్న ఇషా రిసోర్సెస్ ప్రేవేట్ లిమిటెడ్ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు.

కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రులు పీడిక రాజన్నదొర, బూడి ముత్యాలనాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, యోకహోమా కంపెనీ కౌన్సిల్ జనరల్ తాజా మాసా యుకిసన్, సీఈవోలు నితిన్ మంత్రి, అనిల్ గుప్తా, కంపెనీ రాష్ట్ర ప్రతినిధి ప్రహ్లాద్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పలువురు ఉన్నతాధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### అనూహ్య పరిణామం: సీఎం వద్దే హెూం

హెూం, ఇంటెలిజెన్స్ బ్యూరో సహా మంత్రులకు కేటాయించని ఇతర శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. తేజస్వి యాదవ్‌కు ఆరోగ్యం, రోడ్ల నిర్మాణం, మున్సిపల్ పరిపాలన, గృహ నిర్మాణం, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలను కేటాయించారు.

ఆర్థికం, వాణిజ్యం, సభా వ్యవహారాల మంత్రిత్వ శాఖలు కూడా జేడీయూకే లభించాయి. ఈ మూడింటినీ సీనియర్ సభ్యుడు విజయ్ కుమార్ చౌధరికి అప్పగించారు నితీష్ కుమార్. పర్యావరణం, అటవీ మంత్రిత్వ శాఖను తేజ్ ప్రతాప్ యాదవ్‌కు కేటాయించారు. బిహార్‌లో కట్టుదిట్టంగా అమలవుతోన్న మద్య నిషేధ పర్యవేక్షణ మంత్రిత్వ శాఖ సునీల్ కుమార్‌కు దక్కింది. షీలా కుమారికి రవాణా, అనిత దేవికి సాంఘిక సంక్షేమం, చంద్రశేఖర్‌కు విద్య వంటి శాఖలను కేటాయించారు.

### ఏపీతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో 24 గంటల్లో భారీ వర్షాలు

మధ్య, తూర్పు భారతదేశంలో వివిక్త ప్రదేశాలలో విస్తృతంగా వర్షాలు కురుస్తాయి. వాయువ్య, మధ్య, తూర్పు భారతదేశంలో వర్షపాత కార్యకలాపాలు సాధారణం నుంచి సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అరుణాచల్ ప్రదేశ్, సబ్-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, కోస్టల్ ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, కేరళ వెలుపల దేశంలోని మిగిలిన ప్రాంతాలలో ఇది సాధారణ స్థాయికి చేరుకునే అవకాశం ఉంది, ఇక్కడ ఇది సాధారణం కంటే తక్కువగా వర్షం ఉంటుంది, అని వాతావరణ శాఖ పేర్కొంది.

ఇదిలా ఉండగా, మధ్యప్రదేశ్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తోంది. రానున్న 24 గంటల్లో భోపాల్, జబల్పూర్, నర్మదాపురం డివిజన్లలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## చింతపండు ప్రాసెసింగ్ యూనిట్ లు మంజూరు

**పార్వతీపురం, మన్యం, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి ఎంప్లాయిమెంటు జనరేషను కార్యక్రమం క్రింద 16 మందికి చింతపండు ప్రాససింగు యూనిట్లు మంజూరు చేసినట్లు పరిశ్రమలశాఖ సహాయ సంచాలకులు సీతారాం తెలిపారు. జి.ఎల్.పురం మండలం నకు పదకొండు, కురుపాం మండలం నకు నాలుగు, కొమరాడ మండలంల నకు ఒకటి చొప్పున కోటి అరవై లక్షల రూపాయలు విలువచేసే యూనిట్లకు మంజూరు పత్రాలు అందించినట్లు తెలిపారు. అందులో 35 శాతం సబ్సిడీగా 56 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.

## అణుయుద్ధం జరిగితే ప్రపంచంలో సగం జనాభా నాశనం



**న్యూఢిల్లీ:** ఇంతటి ఆధునిక స్వేచ్ఛా యుగంలోనూ యుద్ధాలు ప్రపంచాన్ని కలవరపెడుతున్నాయి. పొరుగున ఉండే ఉక్రెయిన్ పై యుద్ధానికి దిగిన రష్యా అక్కడ శవాల దిబ్బను ఏర్పాటు చేసింది. ఎంతో మంది ప్రజల మాన ప్రాణాలు తీసింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ యుద్ధోన్మాదం.. ఉక్రెయిన్ పక్కలో బల్లెంలాంటి చర్యలు ఈ యుద్ధానికి పురిగొల్పాయి. మధ్యలో ప్రజలు నలిగిపోయారు.ఈ యుద్ధం ఇంకా ముగియకముందే.. ఇప్పుడు చైనా-తైవాన్ -అమెరికా మధ్య యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. తైవాన్ లోకి అమెరికా స్పీకర్ రాక.. తర్వాత చైనా విమానాల యుద్ధ విన్యాసాలతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఇప్పుడు యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. వీటన్నింటి మధ్య అణుయుద్ధం మేఘాలు కమ్ముకున్నాయి.అణ్వాయుధాలు కలిగిన దేశాలు యుద్ధానికి దిగితే పరిస్థితులేంటి? అన్న సందేహాలు కలుగక మానవు. అణుయుద్ధం వస్తే జరిగే ప్రాణ నష్టంపై తాజాగా ఓ నివేదిక బయటకు వచ్చింది. అణుయుద్ధం కనుక జరిగితే ప్రపంచంలోని సగం జనాభా తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని తేలింది. ఈ యుద్ధంలో 5 బిలియన్ల మంది మరణిస్తారని అంచనావేసింది.జర్నల్ నేచర్ ఫుడ్ అనే సంస్థ సమర్పించిన నివేదిక ఇప్పుడు అందరికీ ఆందోళన కలిగిస్తోంది. అమెరికాలోని రూట్ గీర్స్ వర్సిటీ శాస్త్రవేత్తలు దీన్ని రూపొందించారు.అణుయుద్ధానికి చెందిన ఆరు పరిస్థితులను నివేదికలో ప్రస్తావించారు.అమెరికా-రష్యా మధ్య అణుయుద్ధం జరిగితే ప్రపంచ జనాభాలోని సగం మానవాళి నాశనమైపోతుందని పేర్కొన్నారు. అణుయుద్ధంతో వాతావరణంలో కలిగే మార్పులు పంటనష్టం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని నివేదికను రూపొందించారు. అమెరికా నేషనల్ సెంటర్ ఫర్ అట్మోస్పెరిక్ రీసెర్చ్ సాయం తీసుకున్నారు.యుద్ధం జరిగితే ప్రపంచ ఆహార ఉత్పత్తి దారుణంగా ప్రభావితమవుతుందని తేలింది. ఇండియా-పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగితే పంట ఉత్పత్తి 5 ఏళ్లలో 7శాతం పతనం అవుతుంది. ఇప్పటికే ఆకలితో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు ఇది మరింత నష్టం చేకూరుస్తుంది.ఇక అమెరికా-రష్యా గొడవతో 3-4 ఏళ్లలోనే 90శాతం పంట ఉత్పత్తి పడిపోతుంది. అణుయుద్ధాన్ని ముందే పసిగట్టి.. ఆహార ఉత్పత్తులను దాచుకున్నప్పటికీ తర్వాత జరిగే నష్టం నుంచి ప్రపంచాన్ని రక్షించడం ఎవరికీ సాధ్యం కాదని ఈ నివేదిక తేల్చింది. అసలు తినడానికి మనుషులే మిగలరని ఆందోళన వ్యక్తం చేసింది.

## బంగారు గనులు...అమ్మకానికి కేంద్రం రెడీ



**న్యూఢిల్లీ:** బంగారం అంటేనే చాలు దాని విలువ కట్టలేనిది. ఇక దాని మీద మోజు ఎంత ఉందో వేరేగా చెప్పలేనిది. భారతీయులు ఎక్కువగా ఇష్టపడేది కూడా బంగారమే. ఏ విషయాన్ని అయినా బాగా సరి పోల్చాలనుకుంటే బంగారంతోనే పోల్చే గుణం ఒక్క భారతీయులకే ఉంది.మరి బంగారమే ఇంతలా క్రేజ్ సంపాదించుకుంటే బంగరం గనుల గురించి వింటేనే మనసు పులకరించక మానదు కదా. ఒంటి నిండా బంగారం ఆభరణాలు ధరించిన వారిని గనులు ఏమైనా ఉన్నాయా అని అంటారు. అలాంటిది బంగారు గనులు దేశంలో చాలా ఉన్నాయి. ఏపీలో కూడా ఉన్నాయి. మరి ఆ గనులు అమ్మకానికి రెడీ అని కేంద్రం చెబుతోంది.దేశంలో పదమూడు బంగారం గనులను విక్రయించడానికి కేంద్రం రెడీ అయింది. అందులో ఏకంగా పది గనులు ఒక్క ఏపీలోనే ఉన్నాయి. మరో మూడు గనులు ఉత్తరప్రదేశ్ లో ఉన్నాయి. ఈ మొత్తం గనులను అమ్మకానికి కేంద్రం పెట్టేసింది. ఇలా బంగారం గనులను అమ్మడం ద్వారా జాతీయ స్థూల ఉత్పత్తిలో మైనింగ్ వాటాను పెంచాలన్నది కేంద్రం ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.అదే టైమ్ లో రాష్ట్రాలు కూడా ఇప్పటిదాకా 199 మినరల్ బ్లాక్స్ వాటాలను వేలం వేశాయి. ఇలా మినరల్ బ్లాక్స్ ని వేలం వేస్తూ రాష్ట్రాలు తమ ఆదాయన్ని పెంచుకుంటున్నాయి.ఇపుడు బంగారం గనుల అమ్మకం ద్వారా కేంద్రం కూడా భారీ ఆదాయాన్నే ఆశిస్తోంది అని అంటున్నారు. మొత్తానికి అమ్మడాలు అన్నది చాలా కామన్ పాయింట్ గా ఉంది.కేంద్రం అమ్మకం అంటోంది రాష్ట్రాలు అదే బాటన పడుతున్న పడుతున్నాయి. తరగని గనులు ఉన్న ఈ దేశంలో వాటిని అమ్ముకుంటూ పోతే రేపటి తరం ఏమవుతుంది. రేపటి దేశం సంగతేంటి అన్నది కూడా ఆలోచించాల్సిన విషయమే. ఏది ఏమైనా 13 బంగారం గనులను అమ్మకానికి పెట్టాలని కేంద్రం తీసుకున్న ఈ పెద్ద నిర్ణయం బంగారం ప్రేమికులను బాగా గాయపరచేదే.

## ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎవరిది అధికారమంటే?

**న్యూఢిల్లీ:** ప్రతీ ఐదేళ్లకోసారి జనాలు ఓటు వేస్తారు. తమను పాలించేవారిని ఎన్నుకుంటారు. ఆ తీర్పే ఫైనల్. ఐదేళ్ల పాలనను చూసి అధికార పక్షాన్నా? ప్రతిపక్షాన్నా? అనేది వాళ్లు ఎన్నుకుంటారు. లోక్ సభ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉండగానే అప్పుడే ఎగ్జిట్ పోల్స్ ఓపీనియన్ పోల్స్ వెల్లువెత్తుతున్నాయి. కొన్ని సర్వే సంస్థలు మీడియా సంస్థలు.. ప్రజల అభిప్రాయాలను సేకరించి మరీ ఇప్పటి కిప్పుడు ఎన్నికలు జరిగితే ఎవరిది అధికారం అనేది బయటపెడుతున్నాయి. తాజాగా ప్రముఖ జాతీయ మీడియా 'టైమ్స్ నౌ' కూడా అదే చేసింది. దేశవ్యాప్తంగా ఓపినియన్ పోలీస్ నిర్వహించింది. అందులో ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. ప్రజా వ్యతిరేకత బోలెడంత ఉన్నా కూడా మూడోసారి కేంద్రంలో కొలువుదీరేది బీజేపీయేనని ఈ సర్వే తేల్చడం గమనార్హం. మొత్తం 543 లోక్ సభ స్థానాలకు గాను బీజేపీ 292-312 స్థానాలు గెలుచుకొని అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని ఈ పోల్ పేర్కొంది.ఇక కాంగ్రెస్ పార్టీ 118-138 సీట్లకే పరిమితం అవుతుందని తెలిపింది. ఇక థర్డ్ ఫ్రంట్ అంటోన్న టీఎంసీ 27-31 సీట్లు వైసీపీ 17-23 ఆప్ 8-12 టీఆర్ఎస్ 6-10 సీట్లు ఇతరులు 40-52 సీట్లు సాధిస్తారని టైమ్స్ నౌ తేల్చింది.ఇప్పటికే మోడీని కొట్టే నాయకుడు కనుచూపు మేరలో లేడని ఈ సర్వే తేల్చింది. మోడీకి ప్రధాన పోటీదారు విషయంలోనూ పోల్ నిర్వహించగా.. రాహుల్ గాంధీ 22 శాతంతో ముందు వరుసలో నిలిచారు. ఆ తర్వాత స్థానాల్లో కేజ్రీవాల్ 19 శాతం మమతాబెనర్జీ 13 శాతం ప్రియాంకా గాంధీ 11శాతం సీఎం కేసీఆర్ 4శాతం ఇతరులు 31 శాతం ఉన్నారు.కొద్దిరోజులుగా జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెడుతానని కలలుకంటున్న కేసీఆర్ కు టౌమ్స్ నౌ



సర్వే శరాఘాతంగా మారింది.ఈ సర్వే జాతీయ స్థాయిలో నిర్వహించగా తెలంగాణలో మాత్రమే ఉన్న కేసీఆర్ కు పోలింగ్ శాతం ప్రభావం చూపినట్టైంది.ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే టీఆర్ఎస్ 6-10 ఎంపీ సీట్లకు మాత్రమే పరిమితం అవుతారని.. కేసీఆర్ పీఎం రేసులో కేవలం 4శాతం మాత్రమే ఓట్లు సంపాదించారని సర్వే తేల్చింది. కేసీఆర్ కంటే కూడా జాతీయస్థాయిలో రాహుల్ కేజ్రీవాల్ మమతా బెనర్జీ ప్రియాంకాగాంధీలు ముందు నిలవడం విశేషం. అయితే కేసీఆర్ ఇంకా జాతీయ స్థాయిలో పార్టీ పెట్టకపోవడం విధివిధానాలు ప్రకటించకపోడం.. జనాల్లోకి వెళ్లకపోవడమే ఈ ఓటింగ్ తగ్గడానికి కారణం అంటున్నారు.

## ప్రతి రైతు ఇ- క్రాప్ నమోదు చేయించుకోవాలి

### (మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని మండల విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.

సచివాలయం ద్వారా కల్పిస్తున్న సేవలను గ్రామస్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.సూర్యకుమారి కోరారు. గ్రామాల్లో వెల్ నెస్ సెంటర్‌లు కూడా త్వరలోనే ఏర్పాటవుతున్నాయని చెప్పారు. ప్రజలకు ఇకపై గ్రామస్థాయిలోనే సచివాలయంలో వైద్య సేవలు అందనున్నాయని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని తల్లిదండ్రులంతా తమ పిల్లలను బాగా చదివించాలని కోరారు. సచివాలయ సిబ్బందికి గ్రామ ప్రజలు పూర్తిగా సహకరించి వారు కోరిన సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ కోవిడ్ వ్యాక్సిన్ వేసుకొని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు.

**పి.కె.పాలవలసకు హైస్కూలు మంజూరుకు హామీ**

చీపురుపల్లి మండలం పి.కె.పాలవలస గ్రామంలో హైస్కూలు మంజూరుకోసం చర్యలు చేపడతామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలోని బైరెడ్డిపేటలో రూ.40 లక్షల ఉపాధిహామీ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలోని అప్పాపురం మీదుగా ఈ గ్రామాన్ని అనుసంధానించేలా ఒక రోడ్డును మంజూరు చేస్తామన్నారు. తోటపల్లి కాలువ నీరు అందడం వల్లే ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారిందని, సంవత్సరం పొడవునా పంటలు పండి ఇక్కడి భూముల విలువ పెరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఎలాంటి తప్పులు చేయవద్దని కోరారు. వారు ప్రభుత్వానికి కళ్లు, చెవులు వంటి వారని పేర్కొన్నారు. వారు చేసే తప్పులు ప్రభుత్వ పనితీరుపై ప్రభావం చూపిస్తాయన్నారు. ఎలాంటి అవినీతికి, మధ్యవర్తులకు తావులేకుండా ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం నేరుగా లబ్దిదారులకే పథకాల సొమ్మును అందజేస్తుందని, గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి పథకాల అమలులో గల తేడాను ప్రజలు గుర్తించాలని మంత్రి కోరారు.

జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పనిచేసే నాయకులను, పార్టీలను ప్రోత్సహించాలని కోరారు. ఈ మూడేళ్లలో ఒక్క పి.కె.పాలవలస గ్రామంలోనే సంక్షేమ పథకాల కింద రూ.12.40 కోట్లు లబ్దిదారులకు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

తోటపల్లి కాలువ రాక ముందు ఈ ప్రాంతం పూర్తి వర్షాధారంగా వుండేదని, పంటలు కూడా పరిస్థితి వుండేది కాదని ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్ పేర్కొన్నారు. అటువంటిది నేడు తోటపల్లి కాలువలు వచ్చాక పంటలతో పచ్చగా వుంటున్నాయని, నాడు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రిగా బొత్స సత్యనారాయణ కృషివల్లే ఇది సాధ్యమయ్యిందన్నారు.

కార్యక్రమంలో ఎం.పి.పి. ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, గ్రామ సర్పంచ్ జమ్ము సావిత్రి, చీపురుపల్లి ఆర్.డి.ఓ. అప్పారావు, జిల్లాపరిషత్ సి.ఇ.ఓ. అశోక్ కుమార్, పంచాయతీరాజ్ ఇ.ఇ. కె.జి.జె.నాయుడు, డి.ఇ. పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


పంచాంగం

బుధవారం 17-8-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం వర్ష రుతువు
శ్రావణ మాసం

తిథి : షష్టి రా. 08.34
నక్షత్రం : అశ్వని రా. 10.01 వ.
వర్జ్యం : సా. 05.52 ల 07.31 వ.





సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607


## డీలర్స్ వద్ద బుకింగ్స్ మొదలు పెట్టిన స్కోడా కోడియాక్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మళ్లీ భారతీయ రోడ్లపై దుమ్ము రేపేందుకు వస్తోన్న స్కోడా కోడియాక్ - 2023 మొదటి త్రైమాసికానికి భారతదేశంలోని అన్ని డీలర్స్ వద్ద బుకింగ్స్ మొదలయ్యాయి

ఈ ఏడాది ప్రారంభంలోనే కొడియాక్ తిరిగి మార్కెట్లోకి వస్తోందని స్కోడా ఆటో ఇండియా ప్రకటించింది.

7 సీట్ల కాన్ఫిగరేషన్ ఇందులో ఉంటుంది. అంతేకాకుండా నిరూపించబడిన, శక్తివంతమైన, మరియు సమర్ధవంతమైన 2.0 టీఎస్ఐ ఇంజిన్ మునుపటిలాగే కొనసాగుతుంది.

త్వరగా షిఫ్ట్ అయ్యే డీఎస్టీ ఆటోమేటిక్తో పాటు ఆల్-వీల్-డ్రైవ్ సిస్టమ్ స్టాండర్డ్ తో ఇది జత చేయబడింది -కోడియాక్ లో డ్రైవింగ్ మోడ్లతో డైనమిక్ ఛాసిస్ కంట్రోల్ ఉంది. ఇది ఈ కారుకి ఎక్స్క్లూజివ్ ఫీచర్ -కేవలం 7.8 సెకన్లలో 100 కిలోమీటర్ల వేగం

ప్రస్తుతం స్టైల్, స్పోర్టైన్ మరియు లారిన్ %డ% క్లెమెంట్ వేరియంట్లు అందుబాటులో ఉంటాయి.

భారతీయ రోడ్లపై దుమ్మురేపిన స్కోడా ఇండియా ఆటో వారి కోడియాక్ ను ఈ ఏడాది జనవరిలో లాంచ్ చేశారు. ఈ అద్భుతమైన లగ్జరీ 4x4 కార్ ను అలా లాంచ్ చేశారో లేదో ఇలా 48 గంటల్లో రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిగాయి. అప్పటినుంచి ఇంకా చెప్పాలంటే హెచ్ 1 2022 వరకు వినియోగదారులు ఈ కారు గురించి విచారణలు చేస్తూనే ఉన్నారు. దీంతో వినియోగదారుల డిమాండ్ను అనుసరించి 2023కి సాంకేతికంగా అభివృద్ధి చెందిన సరికొత్త ఎస్యువిని ప్రకటించింది స్కోడా ఇండియా ఆటో. దీని ధర రూ. 37,49,000 నుంచి ప్రారంభం అవుతుంది.

## భూసేకరణ పై రైతులతో చర్చించిన ఆర్.డి.ఓ

**విజయనగరం:** విశాఖపట్నం రాయిపూర్ జాతీయ రహదారిపై సంబంధించి ఆర్.డి.ఓ సూర్యకళ మంగళవారం మెంటాడ లో రైతులతో చర్చించారు. రహదారి ఇంటర్చేంజ్ కు సంబంధించిన భూమికి ఇప్పటికే అవార్డ్ పాస్ చేయడం జరిగిందని, నేషనల్ హై వే యాక్ట్ ప్రకారంగా నష్ట పరిహారాన్ని అందుకోడానికి రైతులు ముందుకు రావాలని కోరారు. ప్యాకేజీ 2 పనులకు సంబంధించిన ఈ పనులకు పెగ్ మార్కింగ్ చేసి హద్దు రాళ్లను ఫిక్స్ చేయాలని ఎన్.హెచ్ అధికారులకు ఆర్.డి.ఓ సూచించారు. అలైన్మెంట్ లో 6 కుటుంబాల వారు గృహాలు కోల్పోతున్నందున వారికి అదే గ్రామంలో లేదా దగ్గరగనున్న ప్రాంతంలో రైతుల విజ్ఞప్తి మేరకు ఒక్కొక్కరికి 3 సెంట్ల స్థలాన్ని గృహం కోసం గుర్తించాలని సర్వే అధికారులకు ఆదేశించారు. రహదారి పనులు వేగంగా పూర్తి చేయవలసి ఉన్నందున రైతులు సహకరించాలని కోరారు.

ఈ సమావేశం లో మెంటాడ తహసీల్దార్ ఆదిబాబు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏపీపీగా అవార్డు అందుకున్న వడ్డాది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సీనియర్ న్యాయవాది, పదవ అడిషనల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి కోర్ట్ ఏపీపీ వడ్డాది వెంకట్రావు గారు ఉత్తమ ఏపీపీగా స్వాతంత్ర దినోత్సవం నాడు డిప్యూటీ సీఎం, గిరిజన శాఖ మాత్యులు పీడిక రాజన్న దొర చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో సోమవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏపీపీ వడ్డాది వెంకట్రావుకు రాజన్న దొర ప్రశంసా పత్రం అందజేశారు. ఇలా ఉండగా వెంకట్రావు అనకాపల్లి మండలంమార్టూరు కు చెందిన వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1990లో ఆ గ్రామంలో న్యాయవిద్యను అభ్యసించిన తొలి విద్యార్థి .అనంతరం ఆయన అనకాపల్లి కోర్టులోన్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. 2021 ఆగస్టు 28న వెంకట్రావు ను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆయనకు ఉత్తమ ఏపీపీగా అవార్డు ఇచ్చారు. అనకాపల్లి కొత్త జిల్లాకు ఉత్తమ ఏపీపీగా ఎంపికైన తొలి న్యాయవాది వెంకట్రావు.కాగా వెంకట్రావు కు అవార్డుకు ఎంపిక కావడం పట్ల మార్టూరు గ్రామస్తులు, పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

# విశాఖ సమాచారమ్

బుధవారం 17-8-2022


## ఓ తెలుగు వ్యక్తి గొప్పదనం

కడప జిల్లా ప్రొద్దటూరు కు గర్వకారణం. కాని ఆయన విగ్రహం లేదు టిప్పు సుల్తాన్ కు గౌరం ఇచ్చారు ప్రొద్దటూరు నాయకులు.

గణితబ్రహ్మగా పేరొందిన లక్కోజు సంజీవరాయ శర్మ (నవంబర్ 22, 1907 - డిసెంబరు 2, 1997) ప్రపంచంలో ఆరు వేల గణితావధానాలు చేసిన ఏకైక వ్యక్తి. సంజీవరాయశర్మ 1907 నవంబర్ 27 న కడపజిల్లా ప్రొద్దుటూరు మండలంలోని కల్లూరులో జన్మించాడు.

జన్మతః అంధుడు. అప్పట్లో బ్రెయిలీ లిపి కానీ, అంధుల్ని చేరదీసే వ్యవస్థ కానీ లేదు. శర్మ గారి అక్క పాఠశాలలో చదివినవి ఇంటి దగ్గర గొంతెత్తి బిగ్గరగా మననం చేస్తే అవి విని గుర్తు పెట్టుకుని గణితంలో అపార విజ్ఞానం సాధించాడు.

తండ్రి మరణించడంతో తల్లి పెంచి పెద్దచేసింది. కల్లూరులో రైతులకు ధాన్యం ధర, భూమి కొలతలు చెప్పేవారు. వారు ఆయనకి కొంత సొమ్ము చెల్లించే వారు. గణితంలో పేరు ప్రఖ్యాతులు పొందుతున్న కాలంలోనే ఆయన వయొలిన్ పట్ల ఆకర్షితుడై నేర్చుకొన్నారు.

శ్రీ సంజీవరాయశర్మ తొలిసారి 1928 లో గణితావధానం నిర్వహించారు. అప్పటినుంచి 1995వరకు ఆయన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, బీహారు, ఢిల్లీ రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటించి ఆరువేల ప్రదర్శనలు ఇచ్చాడు. మహానగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాదు లలోను పలు ప్రదర్శనలను ఇచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు 1928 నవంబర్ 15న నంద్యాలలో జరిగినపుడు ప్రధాన ఆకర్షణ శ్రీ సంజీవరాయ శర్మ గారి గణితావధానమే.

సాధారణంగా గణితావధానంలో, పుట్టిన తేదీ ఇస్తే అది ఏ వారము అయిందో చెప్పడం ఒక అంశం-కాని, ఈ విషయంలో శ్రీ సంజీవరాయ శర్మకు ఒక ప్రత్యేకత ఉంది.

ఆ పుట్టిన తేదీ ఏ వారము అయినదో చెప్పడమే కాకుండా, అనాటి పూర్తి పంచాంగము చెప్పేవారు. అంటే, పుట్టిన తేదీ, సమయము, ప్రదేశము చెప్పగానే, దానికి సంబంధించిన తిథి, వారము, నక్షత్రము, కరణము, యోగము, వర్జ్యము, రాశి కూడా చెప్పి, కొంతవరకు జాతకం కూడా చెప్పేవారు.

ఈ ప్రత్యేకతను (మానవ గణన యంత్రంగా [Human Computer] పేరొందిన శకుంతలా దేవితో సహా) మరెవరూ చూపలేక పోయారు. ఆవిధంగా, ఇది అనితర సాధ్యమైన ప్రత్యేకత. 1966 డిసెంబరు ఏడో తేదీ.. అది హైదరాబాదులో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం వేదిక 2 power 103 ఎంత?

దానికి సమాధానంలో ముప్పైరెండు అంకెలున్న సంఖ్య చెప్పారు అవధాని.

'క' నుంచి 'క్ష' వరకు ఉన్న అక్షరాలకు వరుసగా నంబర్లు వేస్తే, 'స, రి, గ, మ, ప, ద, ని" అక్షరాల లబ్దం ఎంత? ఏభై రెండు కోట్ల అయిదు లక్షల ఆరువేలు...

కలం, కాగితం రెండూ ఉన్నా గంటల కొద్దీ సమయంలో కూడా చెప్పలేని సమాధానాల్ని ఆయన ప్రశ్న అడిగినంత సులభంగా, ఏమాత్రం తడుముకోకుండా, ఆలస్యం లేకుండా సమాధానం చెప్పేవారు! ఆయనేమన్నా విద్యావంతుడా?... కాదు.

పోనీ రెండు కళ్లూ ఉండి అంకెలిలా ఉంటాయి, సంఖ్యలిలా ఏర్పడతాయని చూడగలిగిన వారా ?... కాదు. పుట్టుగుడ్డి!

పై ప్రశ్నల వంటివి ఆయన్ని వేలల్లో అడిగారు. ఆయన చెప్పిన సమాధానాలు సరిచూడడానికి గణిత మేధావులకు గంటల తరబడి సమయం కావలసి వచ్చింది).

ఆయనే గణిత బ్రహ్మ డా. లక్కోజు సంజీవరాయశర్మ "అంకెల ఆకాశంలో అమావాస్య చంద్రుడు. ప్రపంచంలో ఆరువేల గణితావధానాలు చేసిన ఏకైక మేధావి!" శ్రీపాద కథల్లో వడ్ల గింజల ప్రస్తావన తెలిసిందే. రాజుని చదరంగంలో ఓడించినందుకు బహుమానంగా...

మొదటి గడిలో ఒక వడ్లగింజ, రెండో గడిలో రెండు గింజలు, మూడో గడిలో నాలుగు, నాలుగో గడిలో ఎనిమిది... ఇలా అరవై నాలుగు గళ్లు నింపి ఇమ్మంటాడతను. రాజు ఓస్ ఇంతేనా అనుకొంటారు. తీరా ఎన్ని వడ్ల గింజలో తేల్చాల్సి వచ్చేటప్పటికీ.. అందరూ తలలు పట్టుకుంటారు!

దానికి సంజీవరాయశర్మ చెప్పిన సమాధానం... ఒక కోటి 84 లక్షల 46 వేల 74 కోట్ల 40 లక్షల, 73 వేల, 70 కోట్ల, 95 లక్షల 51 వేల, 615 వడ్ల గింజలన్నమాట... (1,84,46,74,40,73,70,95,51,615!)

ఒక ఘనపు మీటరు పరిమాణం ఉన్న బస్తాలో దాదాపు ఒక కోటి యాభై లక్షల వడ్లగింజలు పడితే... అటువంటి బస్తాలు ఒక కోటి ఇరవై లక్షల వేల కోట్లు ఘనపు మీటర్ల బస్తాలు అవసరం! నాలుగు మీటర్ల ఎత్తు, పది మీటర్ల వెడల్పు గల.. ఒక గాదెలో ఆ ధాన్యం నింపాలంటే ఆ గాదె పొడవు మూడు వందల కోట్ల కిలోమీటర్లు ఉండాలి. ఈ దూరం భూమికీ సూర్యుడికీ మధ్య ఉన్న దూరానికి 20 ఇంతలు!

అంత ధాన్యం ఈ భూమండలంపై ఉండదు! ఇదంతా అబ్బురమని పించవచ్చు. కానీ సంజీవరాయశర్మ గణితావధాన వివరణ మహిమ అదంతా! ఒకటి, రెండు, మూడు.... ఎలా ఉంటాయో తెలియకుండానే గణితబ్రహ్మ అయ్యారు!

సంవత్సరాలు, తిథులు, నెలలు, నక్షత్రాలు, వారాలు, పక్షాలు... గంటలు, నిముషాలు, సెకనులు ఏవీ తెలియకున్నా అన్నీ తెలుసుకొని గణితంలో అపార విజ్ఞానం సాధించారు.. తొలిసారి 1928లో గణితావధానం నిర్వహించిన అప్పట్నించీ 1995 వరకు ఆయన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, బీహారు, ఢిల్లీ రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటించి ఆరువేల ప్రదర్శనలు ఇచ్చారు. మహానగరాలైన ఢిల్లీ, ముంబాయి, చెన్నై, బెంగుళూరు, హైదరాబాదుల్లోను పలు ప్రదర్శనలు నిర్వహించారు.

## ఘనంగా కలిగొట్ల స్నిగ్ధ శ్రీ జయంతి వేడుకలు





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** కలిగొట్ల స్నిగ్ధ శ్రీ జయంతి వేడుకలు స్థానిక చిన్న బజార్ లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కుటుంబసభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ స్నిగ్ధశ్రీ జయంతి వేడుకలు అందరి మధ్య జరిపించడం చాలా ఆనందంగా ఉందనీ తెలిపారు. ఫౌండేషన్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేసామనీ,ఇంకా సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. అనంతరం 50 మంది పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవతరగతిలో 10 పాయింట్లు తెచ్చుకున్న 10 మంది విద్యార్థులుకు నగదు పంపిణీచేశారు. పేదలకు నెలకు సరిపడే కిరాణా, వాలీబాల్ క్రీడా కారులకు నెట్ జెర్సీలు పంపిణీ చేసారు. మహిళలకు కుట్టుమిషన్ కాంప్లికేషన్ సర్టిఫికేట్ లు పంపిణీ చేసారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో 3వ వార్డు టి. డి. పి. అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, ఫౌండేషన్ సభ్యులు కలిగొట్ల సూర్యనాయణమూర్తి ( బాబ్జి ), కలిగొట్ల భానుజీరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, శ్రీనివాస రావు మాస్టర్, మరియు ఫౌండేషన్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

### అచ్యుతాపురంలో యోకహొమా కంపెనీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సిఎం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో యోకొహెూమా టైర్ల కంపెనీ యూనిట్ ప్రారంభోత్సవానికి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయన ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా యూనిట్ నెలకొల్పిన ప్రాంతానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రులు పీడిక రాజన్న దొర, బూడి ముత్యాల నాయుడు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ, అనకాపల్లి పార్లమెంటరీ సభ్యురాలు డా. బి. సత్యవతి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె. సుభద్ర, ఎమ్మెల్యేలు యు.వి. రమణ మూర్తి రాజు, గొల్ల బాబూరావు, పి. ఉమా శంకర్ గణేష్, అదీప్ రాజ్, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, ఎమ్మెల్సీలు మాధవ్, జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఎస్పీ గౌతమి సాలి తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న 113 వ జయంతి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** సర్దార్ గౌతు లచ్చన్న 113 వ జయంతిని పురస్కరించుకొని వుడా కాలనీ వినాయక్ నగర్ లో యాత శెట్టిబలిజ గౌడ ఈడిగ శ్రీశైన సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు అండి బోయిన అప్పారావు కడవల ఈశ్వర రావు ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి జీవీఎంసీ జోన్-6 కమిషనర్ ఏపీ స్టేట్ యాత వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ న్యాయవాది అండి బోయిన లక్ష్మి పాల్గొన్నారు .ముఖ్య అతిథి ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న స్వతంత్ర సమరయోధులు బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన వ్యక్తి ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొన్నటువంటి వ్యక్తి కళ్ళు గీత కార్మికుల కుటుంబంలో పుట్టి బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో పాటుపడిన వ్యక్తి అలాంటి గొప్ప వ్యక్తి యొక్క జన్మదిన వేడుకలను నిర్వహించే పేదలకు చీరల పంపిణీ కార్యక్రమం చేసిన అండి బోయిన లక్ష్మి కి యాత శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం ఇలాంటి పెద్దలు యొక్క జ్ఞాపకాలను అందరికీ గుర్తు చేస్తున్న వాళ్లని అభినందించారు . గౌతు లచ్చన్న గారి పుట్టిన ఊర్లో పుట్టినందుకు చాలా గర్వపడుతున్నాను అని గౌతు లచ్చన్న స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు .అయినా అలుపెరగని పోరాటం స్వతంత్రం వచ్చేంతవరకు తన పెళ్లి చేసుకో నని చెప్పి కమిట్మెంట్తో పని చేసిన వ్యక్తి స్వతంత్ర అనంతరం తన 39వ సంవత్సరంలో పెళ్లి చేసుకున్నా మహెూన్నతమైన వ్యక్తి స్వాతంత్రానంతరం కూడా కల్లుగీత కార్మికుల యొక్క సమస్యల కోసం పాటు పడిన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మి మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వతంత్రం సమరయోధులు ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొనడం కాకుండా సముద్ర జలాల నుండి ఉప్పును పండించి దాని ద్వారా వచ్చిన డబ్బులతో ఉప్పు సత్యాగ్రహం నాకు సహాయ సహకారాలు అందించిన వ్యక్తి అని స్వాతంత్రానంతరం కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని జాతీయ ఉద్యమం ఉమ్మడి మద్రాసు నండి ఆంధ్ర రాష్ట్రం అవతరణ కోసం పురం నుండి మద్రాసు వరకు ఏడు వందల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన వ్యక్తి అని జై ఆంధ్ర జై తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తి అని కల్లుగీత కార్మికుల సమస్యలను కోసం గొడవ చేసి జీవో నే తీసుకువచ్చిన వ్యక్తి అని అలాంటి మహెూన్నతమైన వ్యక్తి 113 వ జయంతి కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహించడం చాలా ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమానికి ఏకుల వెంకటేష్ గౌడ్, కడవల నాయుడు ,నెల్లి సాధు రావ్, గెద్దాడ అప్పలరాజు ,దుర్గారావు, గెద్దాడ రమేష్ ,బత్తెన పరదేశి ,గోవింద గౌడ్ ,నెల్లి వెంకటరమణ ,పితాని భాస్కర్ ,సురేష్, కవిత, లక్ష్మి, మహిళలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### భారీ ర్యాలీ తో దేశభక్తిని చాటుకున్న ఎం.వి.ఆర్






**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ప్రముఖ వాణిజ్య వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విన్నూత్న రీతిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. పట్టణంలో వెయ్యి మీటర్ల జాతీయ పతాకంతో అతిపెద్ద ర్యాలీ నిర్వహించి తన దేశభక్తిని నిరూపించుకొని అనకాపల్లి పట్టణ ప్రజల మన్ననలు పొందారు. స్థానిక నర్సింగరావుపేటలోని ఎం.వి.ఆర్ స్వగృహం నుండి ఈ జెండా పండుగ ప్రారంభమైంది. వందలాదిగా వచ్చిన గ్రామీణ ప్రాంతాల ప్రజలువిద్యార్థిని విద్యార్థులు త్రివర్ణ పతాకాన్ని మోస్తూ భారత మాతకు జై అంటూ నినాదాలు చేస్తూ సుమారుకు కిలోమీటర్ల పొడవునరాలీ సాగింది. ర్యాలీకి అగ్రభాగాన త్రివర్ణ పతాకాన్ని చేత పెట్టి ముత్యాల వెంకటేశ్వరరావు భారతమాతకు జేయంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శనలో పాల్గొన్న వారందరినీ ఉత్తేజపరిచారు. ఈ భారీ ర్యాలీని ప్రజలు బారులు తీరిన సందర్శించి వెంకటేశ్వరరావు చేసిన ఈ కార్యక్రమానికి ప్రశంసల జల్లులు కురిపించారు. ఈ కార్యక్రమానికి ముందు ఎంవిఆర్ ఇక్కడ సమీపంలోని జేఎంజె హైస్కూల్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. స్వాతంత్ర సముపార్జన కోసం స్వాతంత్ర సమరంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని భరతమాత ముద్దుబిడ్డలుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తల్లిదండ్రులకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎస్ఎస్ఎ లేబులింగ్, డిస్ప్లే అమలు సదస్సుకు కాంద్రేగుల వెంకటరమణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆహార భద్రత, ప్రమాణాల చట్టం (ఎఫ్ఎస్ఎస్ఎ) లేబులింగ్, డిస్ప్లే నిబంధనలు-2018 అమలు, హెచ్చరికలు, వ్యాధులు' అంశంపై తమిళనాడు రాష్ట్రం చెన్నైలో బుధవారం జరగనున్న సదస్సుకు వినియోగదారుల హక్కుల రక్షణ, సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టాల ఉద్యమకర్త, రాష్ట్ర అవార్డుగ్రహీత కాండ్రేగుల వెంకటరమణ హాజరవుతున్నారు. ఈ మేరకు ఆయనకు ఆహ్వానం అందింది. సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-ఎఫ్ఎస్ఎస్ఎ (లేబులింగ్, డిస్ప్లే) నిబంధనలు-2018పై అవగాహన కల్పించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుంది. సదస్సులో పరిమిత సంఖ్యలో వైద్యులు, పోషకాహార నిపుణులు, ప్రాసెస్డ్ ఫుడ్ తయారీదారులు (స్టార్ట్ అప్‌లు), బాలల హక్కుల సంఘాల ప్రతినిధులు హాజరవుతున్నారు.

గడచిన 32 ఏళ్లుగా వినియోగదారుల రక్షణ చట్టం, 16 ఏళ్లుగా సమాచార హక్కు చట్టం అమలు కోసం, చట్టాన్ని ఎక్కువ సంఖ్యలో ప్రజలు వినియోగించుకునేందుకు వీలుగా అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, ఉచితంగా దరఖాస్తులు పంపిణీ, పుస్తకాలు ప్రచురణల ద్వారా ఉద్యమ వ్యాప్తికి ఆయన తెలుగు రాష్ట్రాల్లో విశేషంగా కృషి చేస్తున్నారు. ప్రస్తుతం వెంకటరమణ రాష్ట్ర వినియోగ దారుల సంఘాల సమాఖ్య అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు.

## సెజ్ నిర్వాసితులకు మొండి చెయ్యి చూపిన ముఖ్యమంత్రి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖ జిల్లాలో పరిశ్రమలు ఎక్కడ స్థాపించిన స్థానికులకు 75% ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్ మాటలు కోటలు దాటాయి తప్ప అమలకు నోచుకోలేదని నిర్వాసితులు గగ్గోలు పెడుతున్నారని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఘాటుగా విమర్శించారు.మంగళవారం తెలుగుదేశం కార్యాలయంలోవిలేకరుల సమావేశంలో మాట్లాడారు. అచ్యుతాపురం ఎస్ ఇ జడ్ లో 90 ఎకరాలలో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న ఏ టి జి టైర్ల కంపెనీలో 75% స్థానిక ఉద్యోగాలు అమలు కాలేదని ఈ కంపెనీ ద్వారా 2000 మందికి ప్రత్యేక ఉపాధి కల్పిస్తామన్నారు. ఇప్పటికే400 మంది వరకు ఉద్యోగులను నియమించుకున్నారనిదీనిలో 10% కూడా నిర్వాసితులు లేకపోవడం విడ్డూరంగా ఉందని ఈరోజు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న ఈ పరిశ్రమకు నిర్వాసులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని నాగ జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూడుమడక షిప్పింగ్ హార్బర్ కోసం స్థల పరిశీలన 20 నెలల గడుస్తున్న ఒక అంగుళం కూడా పనుల్లో కదలిక లేదని ఇక్కడ ఒక్క ఇటుకైనా వేయకుండా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నెల్లూరు పోర్టు ప్రారంభోత్సవ సభలో పూడిమడకలో హార్బర్ నిర్మాణం జరుగుతుందని చెప్పడం దెయ్యాలు వేదాల వల్లించిన చందంగా ఉందని ఇక్కడ మత్స్యకారులు కూడా అంటున్నారని నాగ జగదీష్ అన్నారు. ఇటీవల కాలంలోఫార్మా పరిశ్రమంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న సరైన భద్రత ప్రమాణాలు పాటించకుండా సేఫ్టీ ఆడిట్ నిర్వాహకం సరిగా లేకపోవడం అధికారుల పరిశ్రమల తనిఖీ అధికారుల అధికారాలకు కుదించి తనిఖీలు పరిమితం చేయడంతో భద్రత ప్రమాణాలు సరి చేసే వ్యవస్థ ప్రతిష్టంగా లేకపోవడం వల్ల కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారనినాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు.కార్మికులు పనిచేసే చోట భద్రత ఉండడం లేదని కనీస వేతనాలు అమలు కావడం లేదని పర్యావరణ సమస్యలు తీవ్రమవుతున్న కంపెనీలు నిమ్మక నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. అచ్చుతాపురం సెజ్ బ్రాండక్స్ ఆపేరల్ సిటీలోని సీడ్స్ వస్త్ర పరిశ్రమలో రెండు నెలల వ్యవధిలో రెండుసార్లు విష వాయువులు లీక్ అవ్వడంతో మహిళా కార్మికులు అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలైన ఈ మొద్దు ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. ప్రమాదాలపై కమిటీలు నివేదికలు సమర్పించిన ఆ నివేదికలు బయట పెట్టలేదని ఈ చర్యలు కార్మికుల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని భయాన్ని పెంచుతుందని బ్రాండెక్స్ ఆపేరల్ సిటీలో కంపెనీల్లో కార్మికులకు కనీస వేతనం పదివేలు అమలు కాకపోవడం దుర్మార్గమైన చర్యని నాగ జగదీష్ అన్నారు. చిన్నచిన్న కాంట్రాక్టర్లు సరేనా సేఫ్టీ టూల్స్ ని కార్మికులకు సరఫరా చేయకపోవడం వల్ల యజమాని కార్మికులను తక్కువ జీతంతో తక్కువ సమయంలో సమయంలో ఎక్కువ పని చేయించుకొని ఒత్తిడి వల్ల కూడా ప్రమాదాలకి గురవుతున్నారని ఇది చాలా విచారించదగ్గ విషయమని నాగ జగదీష్ అన్నారు. అనకాపల్లి జిల్లాలో తాండవ ఏటికొప్పాక తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీలను ఆధునికరించకపోగా క్రషింగ్ నిలిపివేయడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఈ పరిశ్రమలను ఆధునికరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పరిశ్రమల మంత్రి స్థానిక శాసనసభ్యులు అమర్నాథ్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కళ్ళు తెరిచి వీటిపై దృష్టి పెట్టి రైతులను ఉద్యోగులను కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు పార్లమెంటు ఉపాధ్యక్షురాలు కాయల ప్రసన్నలక్ష్మి శంకర్ల పద్మలత వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి కర్రీ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పెప్పర్‌మెంట్ ఆయిల్ రాస్తే తలనొప్పి తగ్గుతుంది



ఈ రోజుల్లో తలనొప్పి సాధారణ సమస్యగా మారిపోయింది. చిన్నపిల్లలు, పెద్దలు ఇలా వయసుతో తేడా లేకుండా అందరూ తలనొప్పి సమస్యతో బాధపడుతుంటారు. ఒత్తిడి, అలసట, మొబైల్, ల్యాప్‌టాప్‌లు ఎక్కువగా వాడటం, నీరు తక్కువగా తాగకపోవడం, సరిగా తినకపోవటం, స్మోకింగ్, ఆల్కహాల్ అలవాటు వల్ల తలనొప్పి వస్తుంది. చాలామంది తలనొప్పి నుంచి తక్షణం ఉపశమనం పొందడానికి, వెంటనే ట్యాబ్లెట్లు వేసుకుంటూ ఉంటారు. ఇలా ప్రతిసారీ మందులు వేసుకుంటే సైడ్‌ఎఫెక్ట్స్‌తో పాటు పలు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఈ క్రమంలో ఇంట్లో ఉండే కొన్ని సహజ సిద్ధమైన పదార్థాలతో పాటు కొన్ని తేలికైన చిట్కాలను పాటించడం ద్వారా తలనొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. సహజ పద్ధతులు ప్రభావవంతంగా పనిచేస్తాయని, వీటి వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్స్ ఉండవని అంటున్నారు. తలనొప్పిని తగ్గించడానికి, ఎసెన్షియల్ ఆయిల్స్ సమర్థవంతంగా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి తలనొప్పితో పాటు ఇతర సమస్యలు తగ్గటానికీ సహాయపడతాయి.

పెప్పర్‌మెంట్ ఆయిల్‌లో ఎన్నో ఔషద గుణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. విపరీతమైన ఒత్తిడి, ఆందోళన కారణంగా తలనొప్పి వచ్చినప్పుడు కొద్దిగా పెప్పర్‌మింట్ ఆయిల్‌ను తీసుకుని నుదుటిపై, కణతలకు సున్నితంగా మర్దన చేసుకోవాలి. దీంతో ఆందోళనతో పాటు తలనొప్పి కూడా మాయమవుతుంది. NCBI నివేదిక ప్రకారం.. పెప్పర్‌మెంట్ నూనె తలనొప్పి, కండరాల నొప్పి, దురద, జీర్ణ సమస్యలను తగ్గించగలదు. పెప్పర్‌మెంట్ ఆయిల్ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. దీనిని సాధారణంగా మౌత్ వాష్‌లా ఉపయోగిస్తారు.

**చమోమిలే ఆయిల్..** మోమిలే ఆయిల్ రాసుకుంటే.. అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది. ఇది అజీర్ణం, వికారం, చర్మంపై దద్దుర్లు, ఉబ్బరంతో పోరాడటానికి సహాయపడుతుంది. చమోమిలే ఆయిల్ నిద్రను ప్రోత్సహిస్తుంది. నిద్రలేమి కారణంగానూ తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. విపరీతమైన ఒత్తిడి, ఆందోళన కారణంగా తలనొప్పి వచ్చినప్పుడు కొద్దిగా చమోమిలే ఆయిల్‌తో నుదుటిపై, కణతలకు సున్నితంగా మర్దన చేసుకుంటే మీకు రిలాక్సింగ్‌గా ఉంటుంది. చమోమిలే టీ తాగితే.. శరీరం, మనసు రిలాక్సింగ్‌గా ఉంటాయి.

**యూకలిప్టస్ ఆయిల్ (నీలగిరి తైలం)** నీలగిరి తైలం అనేక ప్రయోజనాలు అందిస్తుంది. గాయాలు తగ్గడానికి, రక్తంలో చక్కెరను నియంత్రించడానికి, నంజుపొక్కులు తగ్గటానికి ఉపయోగపడుతుంది. సైనస్‌తో బాధపడేవారికి నీలగిరి తైలం ఔషదంలా పనిచేస్తుంది. ఈ నూనెతో నుదుటిపై, కణతలుకు సున్నితంగా మర్దన చేసుకుంటే.. తలనొప్పి వెంటనే తగ్గుతుంది. నీలగిరి తైలంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి.

**లావెండర్ ఆయిల్..** లావెండర్ ఆయిల్‌ను సాధారణంగా సౌందర్య సాధనగా ఉపయోగిస్తారు. ఇది అనేక సౌందర్య ప్రయోజనాలు అందిస్తుంది. లావెండర్ నూనె దిగులు, ఒత్తిడి, ఆందోళన తగ్గిస్తుంది. ఇది మైగ్రేన్ తలనొప్పితో పోరాడటానికి ఉపయోగించవచ్చు.

**ఎలా వాడాలి..?** మీరు ఎసెన్షియల్ ఆయిల్‌ను నేరుగా మీ చర్మానికి అప్లై చేయకూడదు. ఎసెన్షియల్ ఆయిల్‌ను ప్రతిరోజూ ఉపయోగించే ఏదైనా నూనెతో కలిపి.. చర్మంపై అప్లై చెయ్యాలి. ఈ నూనెను మసాజ్ చేయడానికి వాడొచ్చు. టిష్యూ, కర్చీఫ్‌పై కొన్ని చుక్కల ఎసెన్షియల్ నూనె వేసుకుని వాసన కూడా చూడొచ్చు. రూమ్ ఫ్రెషనర్, బాత్ ఆయిల్‌కి కొన్ని చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ వేసుకోవచ్చు. వీటి సువాసనలు శరీరం రిలాక్స్ అయ్యేలా చూడటంతోపాటు ఉద్వేగాలనూ అదుపు చేస్తాయి.

# ఆస్టియోపోరోసిస్ ఉంటే ఎముకలు బలహీనపడతాయి



ఆస్టియోపోరోసిస్ పెద్ద సమస్యగా మారుతోంది. మనదేశంలో సుమారు 5 కోట్ల మంది దీంతో బాధపడుతున్నారని అంచనా. మన దేశంలో ఆస్టియోపోరోసిస్ కారణంగా ఏటా సుమారు కోటి మంది ఎముకలు విరిగిపోయి బాధపడుతున్నారు. ఆస్టియోపోరోసిస్ అంటే.. ఎముకలు గుల్లబారటం. ఎముకల చేవ తగ్గిపోయి, దృఢత్వం కోల్పోయి.. బలహీనంగా అయిపోవటం. ఆస్టియోపోరోసిస్ వల్ల కణజాలం సాంద్రత తగ్గుతుంది. ఆస్టియోపోరోసిస్ పేషెంట్స్‌కు మామూలుగా కిందపడినా ఎముకలు విరిగిపోతుంటాయి. ఆస్టియోపోరోసిస్‌లో తరచూ తుంటి, మణికట్టు, వెన్నెముక వంటివి విరగటం చూస్తుంటాం. ఆస్టియోపోరోసిస్‌లో తొలిసారి ఎముక విరిగేంతవరకూ ఎలాంటి లక్షణాలూ కనిపించవు. ఆస్టియోపోరోసిస్ వల్ల నొప్పి, వైకల్యం, మంచానికే పరిమితం కావడం, కొన్ని సార్లు మరణమూ సంభవించవచ్చు.

నోయిడాలోని ఫోర్టిస్ హాస్పిటల్ ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్‌మెంట్ విభాగం, డైరెక్టర్ & హెచ్‌ఓడి డాక్టర్ ఆస్టియోపోరోసిస్ సమస్య గురించి, దాని కారణాలు, చికిత్స, లైఫ్‌స్టైల్ గురించి వివరించారు.

ఎముకల క్షీణత వ్యక్తి లైఫ్‌సైకిల్‌లో మామూలే.. కానీ సాధారణం కంటే.. క్షీణత వేగం ఎక్కువగా ఉంటే.. ఆస్టియోపోరోసిస్ సమస్య తలెత్తుతుందు. ఆస్టియోపోరోసిస్ రావడానికి చాలా కారణాలు ఉన్నాయి.

**వయసు పెబడితే..** వయసుతో పాటు ఆస్టియోపోరోసిస్ ముప్పు పెరుగుతూ వస్తుంది. ఎలాంటి వ్యాధులు లేకపోయినా.. 60 ఏళ్లు పైబడ్డ మహిళలకు, 70 ఏళ్లు పైబడ్డ పురుషులకు ఆస్టియోపోరోసిస్ వచ్చే అవకాశం ఎక్కువ. 65 ఏళ్లు దాటిన మహిళల్లో దాదాపు 85% మంది ఆస్టియోపోరోసిస్‌తో బాధపడుతున్నారని అంచనా. వృద్ధులు ఎముకల దృఢత్వాన్ని తరచూ పరీక్షించుకోవటం మంచిది.

**వంశ చరిత్ర..** ఆస్టియోపోరోసిస్ వంశపారం పర్యంగానూ సంక్రమించే అవకాశం ఉంది. మీ కుటుంబంలో ఎవరికైనా ఎముకలు గుల్లబారటం, మెడ బాగా ముందుకు వంగిపోవటం, తుంటి విరగటం వంటి సమస్యలు ఉంటే.. మీరు జాగ్రత్తగా ఉండటం మంచిది. ఇలాంటి వారికి ఆస్టియోపోరోసిస్ వచ్చే ప్రమాదం ఎక్కువ.

**బరువు తక్కువగా ఉన్నా :** శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి (బీఎంఐ) 19 కన్నా తక్కువగా ఉన్నట్టయితే ఆస్టియోపోరోసిస్ ముప్పు ఉన్నట్లే. నెలసరి నిలిచిపోయిన మహిళల్లో ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయులు తగ్గుతాయి. ఇది ఆస్టియోపోరోసిస్‌కు దారితీస్తుంది. బలహీనంగా ఉన్నవారికి ఎముకలు విరిగిపోయే అవకాశమూ ఎక్కువే.

**ఈ అలవాట్లు ఉంటే ప్రమాదం..** అల్కహాల్ ఎక్కవగా తాగినా, . సిగరెట్లు, బీడీలు, చుట్టల అలవాటు ఉన్నా ఆస్టియోపోరోసిస్ వచ్చే ప్రమాదం ఉంది.

**ఈ సమస్యలు ఉంటే..** కీళ్లవాతం, ప్రొస్టేట్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, డయాబెటిస్, థైరాయిడ్ ,త్వరగా నెలసరి నిలిచిపోవటం, అండాశయాలు తొలగించాల్సి రావటం, హెచ్‌ఐవీ, పేగుల్లో పూత, సిలియాక్ డిసీజ్ వంటి జీర్ణకోశ సమస్యలు.. ఉంటే.. ఆస్టియోపోరోసిస్ ముప్పు ఎక్కువగా ఉంటుంది.

ఎముకలు బలహీనపడటం సడెన్‌గా వచ్చే సమస్యకాదు. ముందుగానే జాగ్రత్తలు పాటిస్తే.. ఆస్టియోపోరోసిస్ ముప్పును తగ్గించుకోవచ్చు. ఎముకలు బలంగా ఉండేలా చూసుకోవచ్చు. ఆ జాగ్రత్తలు ఏమిటో చూసేయండి.

**పోషకాహారం తీసుకోండి..** ఎముకల ఆరోగ్యానికి క్యాల్షియం, విటమిన్ డి, ప్రొటీన్ చాలా అవసరం. పాలు.. పెరుగు, మజ్జిగ, పన్నీర్, ఛీజ్ వంటి డైరీ పదార్థాలు.. పాలకూర వంటి ఆకు కూరలు.. సాల్మన్, సార్డైన్ వంటి చేపలను క్రమం తప్పకుండా తీసుకుంటే క్యాల్షియం ఎక్కువగా లభిస్తుంది. రోజూ కాసేపు ఒంటికి ఎండ తగిలేలా చూసుకుంటే విటమిన్ డిని పొందొచ్చు. మన శరీరం కాల్షియం గ్రహించుకోవడానికి, ప్రోటీన్ అవసరం, ఆహారంలో తగినంత ప్రొటీన్ ఉండేలా చూసుకోవటం మంచిది. పప్పులు, చేపలు, పీతలు, రొయ్యలు, మాంసం, చికెన్, పాల పదార్థాలలో ప్రొటీన్ ఎక్కవగా లభిస్తుంది. ఇవి మీ డైట్‌లో చేర్చుకోండి. రోజూ కాసేపు ఒంటికి ఎండ తగిలేలా చూసుకుంటే విటమిన్ డిని పొందొచ్చు.

**వ్యాయామం చేయండి..** క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం ఎముకల ఆరోగ్యానికి మంచిది. బరువులు ఎత్తే, కండరాలను బలోపేతం చేసే, శరీర నియంత్రణకు తోడ్పడే వ్యాయామాలు ఎముకలకు మేలు చేస్తాయి. బరువు అదుపులో ఉంచుకోవటం మంచిది. ఆల్కహాల్ తాగడం తగ్గించాలి, స్మోకింగ్ అలవాటు ఉంటే మానేయండి.

**ఎముక బలాన్ని టెస్ట్ చేయించుకోండి..** ఎముక సాంద్రతను తెలిపే పరీక్ష చేయించుకోవాలి. డ్యూయల్ ఎనర్జీ ఎక్స్-రే అబ్సార్ప్షియోమెట్రీ స్కాన్ చేయించుకుంటే మంచిది. ఆస్టియోపోరోసిస్ ఉన్నట్టు నిర్ధారణ అయితే కనీసం 2-3 సంవత్సరాల పాటు చికిత్స తీసుకోవాలి.

# కాళ్ళు, చేతుల్లో తిమ్మిరి వస్తే గుండె సమస్యగా అనుకోవచ్చా



అనేక సందర్భాల్లో తిమ్మిరి దానంతటే తగ్గిపోతుంది. కొన్ని సార్లు గంటలు, రోజులు కూడా ఉంటుంది. తిమ్మిరి ఇతర లక్షణాలు ఏంటంటే, కొన్ని సార్లు శరీర భాగాల్లో చల్లగా ఉంటుంది. మీ చేతులు, కాళ్ళు రంగు మారడం, విచిత్ర అనుభూతి ఉంటుంది. దీని గురించి డాక్టర్‌ని సంప్రదించండి. ఈ లక్షణాలు పదే పదే కనిపిస్తే వెంటనే వైద్య సాయం తీసుకోండి.

**తిమ్మిరి..** బ్లడ్ వెసిల్స్ తగ్గిపోయినప్పుడు, అది చేతులు, కాళ్ళకు అవసరమైన రక్తాన్ని పరిమితం చేస్తుంది. ఫలితంగా ధమనుల సమస్య వస్తుంది. ఇది శరీర భాగాలకు రక్త సరఫరాని తగ్గిస్తుంది. దీని కారణంగా అనేక సమస్యలు వస్తాయి. అందులో కామన్ లక్షణం తిమ్మిరి. అనేక మంది ఆర్టరీస్ సమస్యలు, గుండె సమస్యలకి సంబంధం ఉంటుందని చెబుతారు. ఈ పెరఫెరల్ ఆర్టరీస్ డిసీజ్ ఉన్నవారికి గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని చెబుతారు.

**వాపు :** తిమ్మిరి కాకుండా గుండెజబ్బులని సూచించే ఇతర లక్షణాలు కూడా ఉన్నాయి. అందువల్ల ఈ లక్షణాలను గమిస్తూ ఉండాలని ఇవి కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలని చెబుతున్నారు నిపుణులు. అందులో పాదాల కండరాలలో నొప్పి, విపరీతమైన అలసట, ఇబ్బంది గుండెజబ్బులను సూచిస్తాయి. పాదాలలో మంటలు కూడా గుండె జబ్బులకి సూచన. తొడల్లో కూడా ఇబ్బందిగా అనిపిస్తుంది. కాళ్ళు, పాదాలలో వాపు గుండె జబ్బుకి మరో ముఖ్య సూచిక.

ఇక గుండె జబ్బుకి దగ్గరి సంబంధం ఉన్న లక్షణాలలో శ్వాస తీసుకోవడం లోపం, ఛాతి బిగుతుగా అనిపించడం, ఛాతీలో నొప్పి, ఒత్తిడి, ఇబ్బందిగా అనిపించడం కూడా. వీటితో పాటు.. కొంతమందికి మెడ, దవడ, బొడ్డు, గొంతు ప్రాంతాల్లో కూడా నొప్పిగా ఉంటుందట.

**యువతకి గుండె సమస్యలు..** ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం, గుండె సమస్యలు ప్రతి సంవత్సరం 18 మిలియన్ల మంది ప్రాణాలను తీసుకుంటుంది. వీటిలో కరోనరీ హార్ట్ డిసీజ్, సెరెబ్రోవాస్కులర్ డిసీజ్, రుమాటిక్ హార్ట్ డిసీజ్, ఇతర వ్యాధులు కూడా ఉన్నాయి. గుండె జబ్బుల కారణంగా సంభవించే మొత్తం మరణాలలో మూడింట ఒక వంతు 70 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న వారిలో వస్తుందని గుర్తించడం నిజంగా ఆందోళన కరమే. దీన్ని బట్టి గుండెజబ్బులు యూత్‌లో కూడా ఎక్కువగా వస్తాయని తెలుస్తుంది.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి..** గుండెజబ్బులు ఏవైనా ముఖ్య సంకేతాలు ఇవ్వకుండా పెరుగుతున్నప్పటికీ, రెగ్యులర్‌గా చెకప్స్ చేయించుకుంటే ప్రారంభ దశలోనే వీటిని గుర్తించొచ్చు. కొలెస్ట్రాల్ స్థాయిలు, హృదయ స్పందన రేటు, రక్తంలో చక్కెర స్థాయి, బాడీ మాస్ ఇండెక్స్ వంటివన్నీ కూడా గుండె జబ్బులకి కొన్ని సూచికలు.

వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో, ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అంతే ముఖ్యం. మద్యపానం, పొగాకు, ధూమపానం, జంక్, ప్రాసెస్డ్ ఫుడ్ వీటన్నింటికి దూరంగా ఉండాలి. వీటి కారణంగానే గుండెజబ్బులు ప్రధానంగా వస్తాయని గుర్తుంచుకోవాలి.

# చర్మం అద్దంలా మెరిసిపోవాలా..



ముఖం మెరిసిపోయేలా కనిపించాలని ప్రతి మహిళా కోరుకుంటుంది. అందంగా కనిపించడం కోసం ముఖానికి చాలా క్రీములు, పౌడర్లు పూస్తుంటారు. ఫేషియల్స్, స్క్రబింగ్, పిగ్మెంటేషన్ ఇలా చాలా రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ అవి అన్ని సార్లు మెరుగైన ఫలితాన్ని ఇవ్వకపోవచ్చు.

**పూర్తిస్థాయి ఆరోగ్యంతో ఉండాలి :** చర్మం పూర్తి స్థాయిలో ఆరోగ్యంగా ఉన్నప్పుడు గాజు చర్మంలా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. చర్మం రంధ్రాలు లేకుండా, కాంతివంతంగా మరియు అపారదర్శకంగా కనిపించాలంటే, చాలా విషయాలు జరగాలి. గ్లాస్ స్కిన్ కావాలంటే చర్మం నిజంగా అన్ని అంశాలలో ఆరోగ్యకరమైనదిగా ఉండాలి. శిశువుల్లో చాలా మృదువైన చర్మం ఉంటుంది. వారి చర్మం పూర్తి స్థాయి ఆరోగ్యంగా ఉండటమే దానికి కారణం.

గ్లాస్ స్కిన్ మరియు కాంతివంతమైన, అపారదర్శక చర్మపు మెరుపును నిలుపుకోవాలనే తపన చాలా కాలం నుండే ప్రజల్లో ఉంది. అయితే గ్లాస్ స్కిన్ యొక్క ప్రకాశవంతంగా కనిపించడం నిజంగా లోపలి నుంచే వస్తుందని వైద్య నిపుణులు వివరిస్తున్నారు.

**ఆరోగ్యకరమైన జీవన శైలి :** గ్లాస్ స్కిన్ పొందాలంటే ఆరోగ్యకరమైన మరియు సమతుల్య జీవనశైలి అవసరం. అలాగే చర్మ సంరక్షణ నియమావళికి అంకితభావం కావాలి. మీరు నమ్మశక్యం కాని జన్యువులతో ఆశీర్వదించబడినప్పటికీ.. ఇవి ఖచ్చితంగా మీరు రాత్రిపూట పొందగలిగే చర్మ ఫలితాలు కాదు.

**గ్లాస్ స్కిన్ కావాలంటే ఏమేం కావాలి?**

ఆయిల్ క్లెన్సర్, డబుల్ క్లీన్సింగ్ కోసం సున్నితమైన ఫోమ్ క్లెన్సర్, ఎక్స్ఫోలియేటర్, టోనర్, ఎసెన్స్, సీరం లేదా ఫేస్ ఆయిల్, మాయిశ్చరైజర్, సన్ స్క్రీన్, ఫేస్ మాస్క్,

**గ్లాస్ స్కిన్ కోసం ఇలా చేయండి.** ముందుగా మీ ముఖాన్ని సున్నితమైన ఆయిల్ క్లెన్సర్‌తో కడుక్కోవాలి. అది రంధ్రాలను మూసుకుపోకుండా లేదా చర్మంలోని సహజ నూనెలను తొలగించదు. అప్పుడు, నురుగు వచ్చే సున్నితమైన క్లీన్సర్ తో శుభ్రం చేయాలి.

**ఎక్స్‌ఫోలియేట్ చేయండి:** ఎక్స్‌ఫోలియేషన్ అదనపు మృతకణాలను తొలగించడంలో సహాయపడుతుంది. చర్మంపై ఉన్న బ్లాక్‌హెడ్స్‌ను తొలగిస్తుంది. సున్నితమైన చర్మం ఉంటే.. ఎక్స్‌ఫోలియేటింగ్‌ను వారానికి రెండుసార్లు మించకుండా వాడాలి.

**టోనర్ ఉపయోగించండి :** టోనర్లు చర్మం యొక్క pHని రీసెట్ చేయడంలో సహాయపడతాయి. అలాగే తర్వాత ఉపయోగించే ఉత్పత్తులు చర్మానికి చక్కగా సరిపోయేలా చేస్తాయి.

**ఎసెన్స్ ప్రయత్నించండి :** ఎసెన్స్ ను చేర్చడం వల్ల చర్మంలో తేమను అలాగే ఉంచుతుంది. అందువల్ల ఉత్పత్తుల శోషణలో సహాయపడుతుంది. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడమే కాకుండా, సహజమైన మెరుపును అందిస్తుంది. కానీ క్రియాత్మక సారాంశం ఏదైనా చర్మ సంరక్షణ దినచర్య యొక్క ప్రయోజనాలను పెంచుతుంది.

**సీరం లేదా ఫేస్ ఆయిల్ :** ఏదైనా గ్లాస్ స్కిన్ రొటీన్‌లో మరొక ప్రధానమైనది సీరం లేదా హైడ్రేటింగ్ ఫేషియల్ ఆయిల్‌ను కలిగి ఉంటుంది. ఇది తేలికైనది. కానీ యాంటీ ఆక్సిడెంట్లతో లోడ్ చేయబడుతుంది. ఇది చివరికి వృద్ధాప్య సంకేతాలకు దారితీసే ఫ్రీ రాడికల్స్ నుండి చర్మాన్ని రక్షిస్తుంది. గ్లాస్ చర్మం కోసం, విటమిన్లు లేదా హైలురోనిక్ యాసిడ్ తో సీరమ్లను ఎంచుకోండి. ఎందుకంటే హైలురోనిక్ యాసిడ్ మీ చర్మాన్ని తేమగా మారుస్తుంది. సహజమైన మెరుపును తెస్తుంది.

**మాయిశ్చరైజర్‌ను వాడండి :** మాయిశ్చరైజర్ చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. చర్మానికి తేమను అందిస్తుంది. ముఖం జిడ్డుగా కాకుండా తేమగా ఉండేలా చేస్తుంది. అలాగే దాని తర్వాత సన్ స్క్రీన్ లోషన్ తప్పనిసరిగా వాడాలి. ఇది సూర్య రశ్మి నుండి మీ చర్మాన్ని రక్షిస్తుంది. సన్‌స్క్రీన్ అనేది ఏదైనా రొటీన్‌లో చర్చించలేని దశ.

**మన్నికైనా ఫేస్ మాస్కలను ఉపయోగించండి :** చర్మం ఎండబెట్టడం లేదా చికాకు కలిగించకుండా రంధ్రాల రూపాన్ని శుభ్రపరిచే మరియు తగ్గించే మట్టి ముసుగుల కోసం చూడండి. షీట్ మాస్కలు చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి మరియు తక్షణ మెరుపును ఇవ్వడానికి పని చేస్తాయి. అయితే తేనె వంటి ప్రశాంతమైన పదార్థాలతో చేసే చికిత్సలు చర్మానికి తేమ మరియు ప్రశాంతమైన కాంతిని అందిస్తాయి.

**మొటిమలు, పొడి చర్మం లేదా జిడ్డు చర్మం ఉంటే ఏమి చేయాలి?** చర్మం రకంతో సంబంధం లేకుండా ఎవరైనా గాజు చర్మాన్ని సాధించగలరని అంటారు నిపుణులు. ఇది మీ కోసం పని చేసే ఉత్పత్తులను కనుగొనడంపై ఆధారపడి ఉంటుంది. ప్రతి ఒక్కరి చర్మం భిన్నంగా ఉంటుంది. మీ చర్మం కోసం పని చేసే సరైన ఉత్పత్తులతో, రూపాన్ని సాధించవచ్చు. అలాగే, చర్మ సంబంధిత సమస్యలు సీజన్లలో మరియు హార్మోన్ల కారణంగా నెలలో కూడా మారుతాయి. అయితే ఈ చర్మ సమస్యలతో కూడా గాజు చర్మం సమయం, సంరక్షణ మరియు నాణ్యమైన ఉత్పత్తులను ఉపయోగించడం ద్వారా సాధించవచ్చు.

**నేను సహజంగా గాజు చర్మాన్ని ఎలా పొందగలను?** ఆరోగ్యకరమైన మరియు సమతుల్య స్వీయ సంరక్షణ సాధన ఇక్కడ కీలకం. మీరు పుష్కలంగా నీరు తాగుతున్నారని, కెఫిన్ మరియు ఆల్కహాల్ వినియోగాన్ని తగ్గించడం, మీ శరీరానికి ఉపయోగపడే ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం మరియు మంచి మొత్తంలో నిద్రపోతున్నట్లు మీరు నిర్ధారించుకోవాలి.

ఎక్కువ కొవ్వు తినండి మీ చర్మ అవరోధం ఆరోగ్యకరమైన కొవ్వులను ప్రేమిస్తుంది. ఎందుకంటే అవి హైడ్రేటెడ్, మాయిశ్చరైజ్డ్ మరియు మృదువుగా ఉండటానికి సహాయపడతాయి. ఇవన్నీ స్పష్టమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని ఇస్తాయి.

పండ్లు మరియు కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి బ్లూబెర్రీస్ ఒక గొప్ప ఎంపిక. అవి చిన్నవిగా ఉండవచ్చు. కానీ అవి యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉండే సమ్మేళనం మరియు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే మీ శరీర సామర్థ్యాన్ని పెంచే ఆంథోసైనిన్స్‌లో అధికంగా ఉంటాయి. ఇతర చర్మానికి అనుకూలమైన ఉత్పత్తులు: బచ్చలికూర, స్పినచ్ వంటి ఆకు కూరలు, మిరియాలు, చిలగడదుంపలు, ద్రాక్ష, గింజలు

హైడ్రేట్, హైడ్రేట్, హైడ్రేట్ నీరు హైడ్రేట్ చేయడమే కాదు, పొడి చర్మాన్ని దూరం చేయడం ద్వారా మీ మొటిమల అవకాశాలను తగ్గిస్తుంది. పొడి చర్మం మీ శరీరం అదనపు సెబమ్‌ను బయటకు పంపడం ప్రారంభించవచ్చు. ఇది మొటిమలకు కారణం కావచ్చు లేదా మరింత తీవ్రమవుతుంది.

## చెడు కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్న వారు డ్రైఫ్రూట్స్ వాడండి



మారుతున్న జీవనశైలి కారణంగా చాలా మంది అధిక కొలెస్ట్రాల్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. అనారోగ్యకరమైన ఫాస్ట్, జంక్ ఫుడ్స్ తినడం వల్లే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. దీని కారణంగా అధిక రక్తపోటు, గుండెపోటు, కరోనరీ ఆర్టరీ వ్యాధి, ట్రిపుల్ నాళాల వ్యాధి వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి ప్రొటీన్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి:** కొలెస్ట్రాల్ పెరగకుండా ఉండాలంటే ఆహార విషయాల్లో శ్రద్ధ వహించాలని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. అలాగే ధూమపానం, ఆల్కహాల్ తాగడం వంటివి మానేయాలని ఆరోగ్య నిపుణుల అభిప్రాయపడుతున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించేందుకు కొన్ని ప్రొటీన్లు ఉండే ఆహారాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

1. **డ్రై ఫ్రూట్స్:** డ్రై ఫ్రూట్స్‌లో ప్రొటీన్లు పుష్కలంగా లభిస్తాయి. ముఖ్యంగా బాదం, వాల్‌నట్స్, పిస్తా వంటి పోషకాలు అధికంగా ఉండే డ్రై ఫ్రూట్స్‌ను తింటే, అది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి సహాయపడుతుంది.

2. **కాయధాన్యాలు:** కెనడియన్ మెడికల్ అసోసియేషన్ పరిశోధన ప్రకారం.. కాయధాన్యాల వినియోగం ద్వారా చెడు కొలెస్ట్రాల్‌లో 5 శాతం తగ్గుతుందని పేర్కొంది. కాబట్టి రోజువారీ ఆహారంలో ఖచ్చితంగా కాయధాన్యాలను తీసుకోవాలని నిపుణులు తెలుపుతున్నారు.

3. **సాల్మన్ ఫిష్:** నాన్-వెజ్ తినడానికి ఇష్టపడే వారు.. సాల్మన్ ఫిష్‌ను తినొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనిని ప్రొటీన్ రిచ్ ఫుడ్‌గా కూడా పిలుస్తారు. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వు చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది.

4. **ఓట్స్:** ఓట్స్ శరీరాని చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ ను నియంత్రిండానికి ప్రభావవంతంగా పనిచేస్తుంది.

5. **సోయా ప్రొటీన్:** సోయా ప్రొటీన్‌తో తయారు చేసిన టోఫు శరీరానికి చాలా రకాల ప్రయోజనాలను చేకూర్చుతుంది. అయితే ఇది గుండెలో ఉన్న సిరల్లో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి సహాయపడుతుంది.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర డిప్యూటీ సీఎం రాజన్న దొర ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ రవి పట్టంశెట్టి, జిల్లా ఎస్పీ గౌతమిశాలి పాల్గొని గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, ఎన్.సి.సి.కేడెట్లు నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 76వ స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగావిద్యార్థులు నిర్వహించిన నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి, అనంతరం గృహ నిర్మాణ శాఖ, సమగ్ర శిక్ష (విద్యా శాఖ), వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, డిఆర్డిఎ, జలవనరుల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, డ్వామా, పౌర సరఫరాల శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, అగ్నిమాపక శాఖలు అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి శకటాలు ప్రదర్శించగా, అనంతరం ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు మంత్రి ప్రసంసా పత్రాలు అందజేశారు.

డ్వామా, వ్యవసాయ శాఖ, పశు సంవర్థక శాఖ , మత్స్య శాఖ, సమగ్ర శిక్ష, ఉద్యానవన శాఖ, గిరిజన సహకార సంస్థ, అగ్నిమాపక శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎపిఇపిడిఎల్, ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి వివరాలు అడిగి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి, జిల్లా కలెక్టర్ రవి పట్టంశెట్టి, ఎస్పీ గౌతమిశాలి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ వెంకటరమణ, పోలీసు అధికారులు, ఇతర అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించడంతో వేడుకలను తిలకించేందుకుప్రజలు ఆసక్తితో తరలివచ్చారు. స్టేడియం గ్యాలరీలలో కూర్చొని ఆద్యంతం వేడుకలను తిలకించారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగాపట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో లో సోమవారం వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాల ప్రదర్శన ప్రజలను ఆకట్టుకున్నాయి. గృహ నిర్మాణ సంస్థ, పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, గ్రామ సచివాలయాలు, జిల్లా






గ్రామీణాభివృద్ధి సంస్థ, 108, 104, అగ్నిమాపక శాఖ, పౌర సరఫరాలు, తదితర శాఖలు చేపడుతున్న కార్యక్రమాలపై రూపొందించిన శకటాలు ప్రజలను ఆసక్తిగా తిలకించారు. శకటాల ప్రదర్శన లో పశుపోషణకు మొదటి బహుమతి, డి ఆర్ డి ఏ శకటానికి రెండవ బహుమతి లభించగా, ఐసీడీఎస్ శాఖ శకటానికి ముడవ బహుమతి లభించింది. ఆయా శాఖల అధికారులకు సర్టిఫికెట్, మెమెంటోలను రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి , జిల్లా ఇంచార్జి మంత్రి రాజన్న దొర అందించారు.

కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు బీసెట్టి సత్యవతి, కలెక్టర్ రవి పట్టంశెట్టి ,ఎస్పీ గౌతమి సవాంగ్,జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జెకె హైస్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జె.కె హైస్కూల్ ఆవరణలో స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్. వి. జయ కుమార్ జాతీయ జెండాను ఎగరవేసారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, జాతి మతాలకు అతీతంగా జరుపుకునే జాతీయ పండుగా ఈరోజుని ఎందరో మహనీయులు త్యాగ ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందని, అదే స్ఫూర్తితో యువత దేశాన్ని అభివృద్ధి చేయుటకు క్రమశిక్షణ తో, పట్టుదలతో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు డి. గౌ తిక , కె. నవీన్ బృందం , సీహెచ్ . హన్సిక , పి. రాజేశ్వరీ భక్తి బృందం , దేశభక్తి గేయాలను ఆలపించగా విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు . ఉపాధ్యాయులు కె. అనిల్ కుమార్ , కె. లక్ష్మణ్ ,ఏ సత్య శ్రీ , ఎన్. కృష్ణకుమారి, ఎస్ .పద్మ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ రవి సుభాష్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి సుభాష్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనకుమారి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): 75 వ స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకుని స్థానిక భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే మనకు స్వాతంత్ర్యం వచ్చిందనీ అన్నారు. 75 వ స్వాతంత్ర్య వేడుకలు ప్రతీ ఒక్కరూ జరుపుకోవలసిన బాధ్యత మనందరి పై ఉందనీ తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, 2,3,7 కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా అప్పల కొండ, పిల్లా మంగమ్మ, మాజీ జెడ్పిటిసిలు కశిరెడ్డి దామోదరం, శరగడ అప్పారావు, మాజీ కౌన్సిలర్ చిలకా నర్సింగరావు, 1,2,3,4 వార్డుల పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, బడికంతం నీలకంతం, పాసి నర్సింగరావు, పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లజీ, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు, తాతారావు, జోగారావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ, తిమ్మాపురంలో వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.మారిటోరియం చైర్మన్ కాయల వెంకటరెడ్డి,ఎసిపి ట్రెజరర్ గోపీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

బిజెపి 1,2 వార్డుల అధ్యక్షులు శీరపు రామలక్ష్మి ఆధ్వర్యంలో 75 వ స్వాతంత్ర్యదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ అనకాపల్లి వెంకటరావు పతాకావిష్కరణ గావించారు.

సిఐటియు పార్టీ ఆధ్వర్యంలో:: సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఆర్.ఎస్.ఎన్ మూర్తి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.ముందుగా ర్యాలీ నిర్వహించారు.

సిపిఐ ఎఐటియుసి ఆధ్వర్యంలో ఎఐటియుసి అధ్యక్షుడు అల్లు బాబూరావు ఆధ్వర్యంలో జెండా పతాకావిష్కరణ చేసారు.

భీమునిపట్నం మండలం,జీరుపేటలో జీరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎర్ను శ్రీను, వై.వి రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

తగరపువలస జిల్లా పరిషత్ హైస్కూల్ 1992-93 బ్యాచ్ నమ్మి శ్రీరామ్ ఆధ్వర్యంలో విద్యార్థులు తగరపువలస రాజవీధి నుంచి తగరపువలస లో 15కి.మీ మేర బైక్ ర్యాలీ నిర్వహించారు.

(సాగర్ అసోసియేషన్ అఫ్ వాకర్స్) అధ్యక్షులు కోట మల్లికార్జున రావు , కార్యదర్శి అమనాపు అప్పలనాయుడు,, కోశాధికారి బోండా బాలాజీ, జాయింట్ సెక్రెటరీ లచ్చు బుగత గణపతి రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పంచదారల సింహాద్రి,, ఉపాధ్యక్షులు కోట పద్మారాణి, పి. ఆనందరావు, పి ఆర్ ఓ మాదా వెంకట పార్వతీశం ఆధ్వర్యంలో స్థానిక సాయి సదనం నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.

## పెద గదిలి స్మశాన వాటికలో మొక్కలు నాటే కార్యక్రమం



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 12 వ వార్డు పరిధిలో గల పెదగదిలి ప్రాంతంలో ఉన్న స్మశాన వాటిక లో గ్రామ అధ్యక్షులు బొట్ట అప్పలరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. స్మశాన వాటిక ప్రాంగణం చుట్టూ తన సొంత నిధులతో సుమారు 50 మొక్కలపైగా నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్క నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుణుపూరు శ్రీనివాసరావు, కోశాధికారి ఒమ్మి అప్పలరాజు, సలహాదారులు ఎన్ సుబ్బిరెడ్డి, సంఘం సభ్యులు చల్ల రాజు, పాల్తెరు శ్యాంసుందర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): :పార్వతీపురం మన్యం జిల్లాలోని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం. పి. సంఘం అధ్యక్షతన సోమవారం పార్టీ కార్యాలయము నందు 76 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించి,జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూదేశానికి స్వాతంత్రం వచ్చి ఆగస్టు 15, 2022 నాటికి 75 ఏళ్ళు పూర్తి అయింది కాని, మన నాన్ షెడ్యూల్ ఆదివాసీలకు నేటికి పూర్తి స్వాతంత్రం రాలేదని, రాజ్యాంగం ఆదివాసీలకు ఇచ్చిన ప్రత్యేక హక్కులు, రక్షణలు పొందలేక పోయారని. నేటికి అదే పరిస్తితి కొనసాగుతుందని ఆయన ఆరోపించారు.దీనిలో భాగంగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పేడాడ భాస్కరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ 1947లో దేశానికి స్వాతంత్రం రాగా, 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగము అమలులోకి వచ్చిన నెలలోనే ఆదివాసీ ప్రాంతాలను "షెడ్యూల్" ప్రాంతాలుగా ప్రకటిస్తూ భారత రాష్ట్రపతి చేసిన "నోటిఫికేషన్" లో మన రెండు తెలుగు (తెలంగాణా-ఆంధ్ర) రాష్ట్రాలలో 800 వందల గ్రామాలను చేర్చకుండ వదిలేసారని, ముఖ్య మంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డి తనను కలసిన ఆదివాసీ ఎమ్మెల్యేలుకు హామీ ఇస్తూ, నాన్-షెడ్యూల్ ఆదివాసీ గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాలలో కలిపే ప్రతిపాదనలను "వచ్చే శాసనసభ సమావేశాల"లో పెట్టి తీర్మానం చేస్తామని హామీ ఇచ్చి నట్లుగా మీడియాలో వచ్చింది. కాని నేటికి అది జరగలేదు. పాలక పార్టీలు సంబరాలు చేసుకుంటున్న ఉన్నాయి. స్వాతంత్రానికి ఈ జాతీయ జెండా కాదని ప్రజల సమస్యలు మౌలిక సదుపాయాలు కూడా డిమాండ్ ఉందని ఆ రోజుల్లో ఈ ప్రభుత్వాలు బ్రిటిష్ ప్రభుత్వాన్ని అల్లూరి సీతారామరాజు కోసం పోరాటాలు చేసి ప్రాణాలర్పించిన కమ్యూనిస్టులు కూడా ఉన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో గిరిజను తమ తమ సమస్యలపై ఏ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న ఆఫీసులో న్యాయం జరగడం లేదని అన్నారు.మరియు ఏవైతే ప్రజలకుఉపయోగపడేసమస్యలు ,సదుపాయాలు నెరవేర్చే రోజు నిజమైన స్వాతంత్రం వచ్చింది అని నమ్ముతారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బిడ్డ ఆదినారాయణ, నిమ్మక సూరన్న తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి





ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): 75 సం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆరిలోవ లో ని దివ్యాంగుల సేవా సంఘం ఆద్వర్యలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

చీఫ్ గెస్ట్ గా డాక్టర్ సురేష్ మీనన్ కో ఆర్డినేటర్ ఏపి స్టేట్ పోస్ట్ డాక్టోరల్ ఫారమ్మా పాల్గొన్నారు. దివ్యాంగులు అని రంగాల్లో అభివృద్ధి చెందాలి అని అన్నారు మరియు అందరికీ ఇల్లూ మంజూరు చేయాలి అని ప్రభుత్వం నీ కొరినరు.ఈ కార్యక్రమం లో ఓ. రామరాజు. ఆద్యక్ష త వహించారు. 10వేల రూపాయల పెన్షన్ దివ్యాంగులందరికి పెన్షన్ అందచేయా లని కోరారు దివ్యాంగులు జెండా పండగను . ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.తిరుపతి మోహన్ గణపతి గురుమూర్తి స్వర్ణ, రఘునాథ్ పండా, సీతమ్మ, ఈశ్వరవు, శ్రీనివాస్ సాహు, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): ఆజాద్ కి అమృత్ మహెూత్సవ్ లో భాగంగా 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలు ఉపకార సంస్థలు. ఎస్ఎస్-ఎల్ఎస్. అధినేత కంచర్ల అచ్యుతరావు. కంచర్ల ఉపేంద్ర. ఆధ్వర్యంలో ఘనంగా వినూత్న రీతిలో వందలాది మంది ప్రజలు తరలిరాగా 150 అడుగుల భారీ త్రివర్ణ పతాకం చేతబూని 11,12,, వార్డు లలోబాలాజీ నగర్ .అంబేద్కర్ నగర్. టిఐసి పాయింట్. మీదుగా నెహ్రూ నగర్ కూడలికి చేరుకుని సుమారు 500 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు.స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేశభక్తి గేయాలతో డీజే సౌండ్ సిస్టం .వివిధ వేషధారణల భారీ ర్యాలీనిఎస్ఎస్ఎల్ క్రియేషన్స్ అధినేత కంచర్ల అచ్యుతరావు ప్రారంభించారు.

ఈ ర్యాలీలో మహాత్మా గాంధీ, సరోజినీ నాయుడు, ఝాన్సీ లక్ష్మీబాయి, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, బాబాసాహెబ్ అంబేద్కర్. ఇందిరా గాంధీ ,భారత మాత తో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడి,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.అచ్చం నాయుడు, పవన్ కళ్యాణ్, బొత్స సత్యనారాయణ , సిపిఐ సిపిఎం నాయకులుమధు ,సుధాకర్.. తదితరల వేషధారణలో ప్రజలుతరలివచ్చారు.

అనంతరం అందరి సమక్షంలో కంచర్ల అచ్యుత్ రావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గణేష్ డిఫెన్స్ అకాడమీలో జాతీయ జెండా ఆవిష్కరించిన చిన్నారి



చోడవరం, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లో ఉన్నటువంటి స్థానిక గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆవరణలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ పండుగ చేసుకోవడం జరిగింది. ప్రస్తుత సమాజంలో ఆడవారిపై చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు కడుపులోనే ఆడ శిశువుల్ని హతమారుస్తున్న దురాగతాలకు చెంపపెట్టుగా ఈరోజు గణేష్ డిఫెన్స్ అకాడమీ లో జరిగినటువంటి స్వాతంత్ర వేడుకలలో మూడు సంవత్సరాల చిన్నారి చేతుల మీదగా జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. పుల్లేటి గణేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గణేష్ డిఫెన్స్ అకాడమీలో అగ్నిపథ్ కు శిక్షణ పొందుతున్నటువంటి భవిష్యత్తు ఆర్మీ జవాన్లు స్థానిక అన్నవరం గ్రామ యువత పాల్గొనడం జరిగింది



# ఎన్టీపీసీలో జెండా ఆవిష్కరించిన గ్రూప్ జనరల్ మేనేజర్ చౌక్స

పరవాడ, (విశాఖ సమాచారమ్): ఎన్టీపీసీ సింహాద్రిలో 76వ స్వాతంత్ర్య దినోత్సవం (ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ గ్రూప్ జనరల్ మేనేజర్ జి సి చౌక్స్ సోమవారం విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సింహాద్రి పవర్ స్టేషన్ సాధించిన విజయాల గురించి ప్రస్తావించారు.

పవర్ ఎక్సెల్ అవార్డులు, జీఎం మెరిటోరియస్ అవార్డులు మరియు వారి సంబంధిత పని ప్రాంతాలలో అత్యుత్తమ సహకారం అందించిన ఉద్యోగి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ జి ఎం, జి జి యం, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంత ఆరోగ్యంపై దృష్టి సారించాలి



**పార్వతీపురం (సీతంపేట), (విశాఖ సమాచారమ్):** గిరిజన ప్రాంతంలో ఆరోగ్యంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. మంగళ వారం సీతంపేట సందర్శనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య, ఇంజనీరింగ్ అధికారులతో సంబంధిత పనులపై సమీక్షించారు. ప్రతి గిరిజన గ్రామంపై దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజల్లో ముఖ్యంగా కొండ ప్రాంతాల్లో ఉండే వారికి అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. తాగు నీటి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన చెప్పారు. నీరు కలుషితం కాకుండా చూడాలని, సమయానుసారంగా క్లోరినేషన్ చేయాలని ఆయన ఆదేశించారు. వేడి ఆహార పదార్థాలు తీసుకునేటట్లు చైతన్య పరచాలని ఆయన పేర్కొన్నారు. దోమ కాటుకు గురికాకుండా దోమ తెరలు వాడకం ఉండాలని క్షేత్ర స్థాయి సిబ్బంది నిరంతరం తెలియజేయాలని ఆయన ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ వంటి సంఘటనలకు తీవ్రత ఉన్న గ్రామాలలో విస్తృతంగా పిచికారి చేయాలని ఆయన ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం పిచికారి జరగాల్సిందే అని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి తీవ్ర పరిస్థితులు తలెత్తరాదని ఆయన ఆదేశించారు. గర్భిణీలు, చిన్నారులు, బాలింతల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన స్పష్టం చేశారు. వర్షాల సమయంలో ఆసుపత్రికి చేరుటకు సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల నుండి గర్భిణీలకు ముందుగానే ఆసుపత్రిలో చేర్చాలని ఆయన పేర్కొన్నారు. గర్భిణీలకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్, కాల్షియం మాత్రలు, టిటి ఇంజెక్షన్ వేయాలని, సంపూర్ణ పోషణ కిట్లను అందజేయాలని ఆయన ఆదేశించారు.

**భవనాలు వేగవంతం కావాలి.**

ఇంజినీరింగ్ శాఖలు చేపట్టిన భవనాలు, ఇతర నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పనులలో జాప్యం జరగరాదని ఆయన స్పష్టం చేశారు. త్వరితగతిన పూర్తి చేసి జిల్లాను ప్రగతి పథంలో ఉంచాలని ఆయన సూచించారు. ప్రారంభించాల్సిన పనులు తక్షణం ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి డా.బి.నవ్య, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారి జి. మురళి, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఐ టి ఉద్యోగాలకు శిక్షణ తరగతులు ప్రారంభం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉక్కునగరం మరియు పరిసర ప్రాంతాలలో నివాసముంటున్న నిరుద్యోగ యువతి యువకులకు "జాబ్ ఓరియెంటెడ్ ఐ టి శిక్షణ" మంగళవారం సి ఐ టి యు యూనియన్ కార్యాలయం నందు 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు, క్రోమియం సొల్యూషన్స్ డైరెక్టర్స్ సతీష్, దివాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్టీల్ సిఐటియు మరియు క్రోమియం సొల్యూషన్స్ వారి ఆధ్వర్యంలో మూడు నెలల పాటు సాగనుంది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగారావు మాట్లాడుతూ నేడు ఐటి సంస్థలలో ఉపాధి పొందడం కోసం అర్హత కలిగి ఆసక్తి ఉన్న అనేక మంది యువత ఈ పరిసర ప్రాంతాలలో ఉన్నారని అన్నారు. వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారము అందక వారు ఆందోళన పడుతుంటే వారికి ఇప్పుడు ఉద్యోగ అవకాశాలకు అవసరమైన శిక్షణను ఇక్కడ ఇవ్వనున్నారు కనుక ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం

క్రోమియం సొల్యూషన్స్ డైరెక్టర్స్ ఏ. దివాకర్, ఎస్ సతీష్ లు మాట్లాడుతూ ఈ శిక్షణ కేవలం పాఠ్యాంశాలుగానే కాక రియల్ టైమ్ అప్లికేషన్స్ కు సరిపడే విధంగా శిక్షణను తీర్చిందిద్దం అని తెలియజేశారు. స్థానిక యువతను ప్రోత్సహించడం కోసం కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు అభ్యర్థన మేరకు మేము సహకరిస్తున్నామని చెప్పారు.

స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్

సిఐటియు కార్యదర్శి కె. యమ్. శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక యువత ఉద్యోగ అవకాశాల కై వీటిని నేర్చుకోవడం కోసం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వలస వెళ్తున్నారని అన్నారు. వీటిని పరిగణంలోకి తీసుకుని కార్పొరేటర్ బి గంగారావు అభ్యర్థన మేరకు ఈ కార్యక్రమంనికి స్థానిక సిఐటియు కార్యాలయాన్ని వినియోగించుకోవడం కోసం సంసిద్ధతను ప్రకటించామని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, యు వెంకటేశ్వర్లు, యు. రామ స్వామి , దిలీప్ కుమార్, పృథ్వీ, ప్రచార కార్యదర్శి వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో ప్రజల జీవణ ప్రమాణాలను, పెంపొందిస్తున్న ఏకైక ప్రభుత్వం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం 3ఏళ్ల పాలనలో ప్రజలకు చేసిన మేలును వివరించి 18వ వార్డు పట్టణ ప్రజానీకం నుంచి మళ్లీ సీఎం గా జగన్ గారిని గెలిపించాలని అని కోరుతూ ఆశీర్వాదములు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం అర్బన్: పార్వతిపురం పురపాలక సంఘం, కొత్తబెలగాం ప్రాంతం, 9వ సచివాలయం, 18వ వార్డు, నాయుడు వీది కాలనీ వద్ద నుంచి ఈరోజు ఉదయం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సచివాలయం పరిధిలో 3వ రోజున నిర్వహించడం జరిగినది. ఎమ్మెల్యే తమ వార్డు విచ్చేసిన సుభ సందర్భంగా ఆయన్ని స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరేస్వరి, సీనియర్ నాయకులు అధినారాయణ దంపతులు ఇరువురు పూల మాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగినది. ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు తో కలిసి నేరుగా ప్రతీ ఇంటికి వెళ్లి వారికి జగన్ గారి వైసీపీ ప్రభుత్వం చేసిన సహాయాన్ని మరొకసారి తెలియ చేస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందటం లేదా అన్న విషయం తెలుసుకుని మరీ అలాంటి వారు ఎక్కడైనా ఉంటే వారి వివరాలు నమోదు చేయించి వారికి రానున్న కాలంలో పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు కొన్ని కొన్ని సమస్యలకు సత్వరం పరిష్కరించేందుకు సహితం అత్యవసర చర్యలు తీసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పెద్ద యెత్తున పార్టీ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, మున్సిపల్ అధికారులు, మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ఏఎంసి డైరెక్టర్లు, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 150 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** మండలంలో మంగుతుర్తి గ్రామమునందు 76 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ కసిరెడ్డి శివజ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 150 అడుగుల జాతీయ పతాకాన్ని గ్రామంలో విద్యార్థులు, గ్రామస్తులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ శివజ్యోతి మీడియాతో మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో మన స్వేచ్ఛగా జీవిస్తున్నాం అంటే అది మహనీయుల ప్రాణత్యాగాలు అని అటువంటి మహనీయులను మనం రోజు స్మరించుకోవాలని వారు చూపిన దారిలో నడవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ,గ్రామ ప్రజలు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా కోవిడ్ బుస్టర్ టీకా స్పెషల్ డ్రైవ్



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జిల్లా వ్యాప్తంగా కోవిడ్ బూస్టర్ టీకా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరుగుచున్నది. ఈ సందర్భంగా పార్వతీపురం మండలంలో ఉన్న సంగం వలస , ఎమ్ ఆర్ నగరం , చిన బొండపల్లి గ్రామాల్లో వైద్య సిబ్బంది నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఇంఛార్జి ఇమ్యు నై జేషన్ అధికారి డాక్టర్ టి.జగన్మోహన్ పర్యవేక్షించి తగు సూచనలు చేయడమైనది. ఈ అవకాశాన్నీ అర్హులందరూ త్వరితగతిన వినియోగించు కోవాలని గ్రామస్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. కృష్ణం రాజు , సూపర్ వైసర్స్ , వైద్య సిబ్బంది , స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## సర్వేనెంబర్ 86, 274 లో జరుగుతున్న భూకబ్జాలపై సమగ్రమైన విచారణ జరపాలి

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 65 వార్డ్ పరిస్థితి సర్వేనెంబర్ 86 మరియు 274లో ప్రభుత్వ భూములు విచ్చలవిడిగా కబ్జా అవుతున్నప్పటికీ పరిరక్షించడంలో గాజువాక మండల రెవెన్యూ అధికారులు జీవీఎంసీ అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారని ఈ భూకబ్జాలపై లోకాయుక్త గాని సిట్టింగ్ జడ్జి విచారణ జరిపించి కఠినమైన చర్యలు తీసుకోవాలని గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గాజువాక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు . ఈ సందర్భంగా ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ వైకాపా అధికారంలో వచ్చిన మూడేళ్లలో 80 కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములు అన్యాయకంతమైన అన్నారు ఇప్పటికైనా మున్సిపల్ మరియు మండల అధికారులు బాధ్యతలు తీసుకొని అక్రమ నిర్మాణాలను అరికట్టడానికి ప్రత్యేకమైన టాస్క్ ఫోర్స్ నియమించాలని డిమాండ్ చేశారు . పది రోజుల్లో ఆక్రమణలు తొలగించకపోతే గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల మరియు మున్సిపల్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ బై పిల్లి గాంధీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు చెరుకూరు నాగేశ్వరరావు జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి సమ్మిడి ఉమా 65వ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కర్రి కృష్ణ 64 ప్రధాన కార్యదర్శి కదిరిపోల్ రాజు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు దేవునిపల్లి సీతారాం ,గాజువాక మహిళా నాయకురాలు రెట్టి. జయ, వార్డు తెలుగు అధ్యక్షులు అప్పలరాజు, వార్డు ఉపాధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ రాజు ,

ఈ ధర్నా అనంతరము గాజువాక మండల తాసిల్దార్ కి


విద్యుత్ కోతల నుండే కాకుండా
విద్యుత్ ఛార్జీల నుంచి కూడా ఉపశమనం

- మీకు కావల్సిన విద్యుత్‌ను మీ ఇంటి వద్ద మీరే ఉత్పత్తి చేసుకోండి.
- సగం ఛార్జీలకే హాయిగా నిరంతరాయంగా విద్యుత్‌ను వినియోగించుకోండి.
- మీకు అందుబాటులో ఇప్పుడు అతి నాణ్యతా ప్రమాణాలతో కూడిన సౌర విద్యుత్ ఉత్పాదన పలకలు మేము ఏర్పాటు చేస్తాం.




ఎంఎస్ఎల్ రెన్యువబుల్ ఎనర్జీ పవర్ ప్రైవేట్ లిమిటెడ్.
గణేష్ కోలని, శ్రీనివాస్ నగర్, విశాఖపట్నం. సెల్ : 93470 52341 (వాట్సప్) veera2k6@gmail.com
మీకు అందుబాటులోకి తీసుకువస్తున్న వారు
విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక, విశాఖపట్నం.
సెల్ : 93939 49345 మరియు 82475 26179



ప్రకృతిలో అన్నింటికన్నా విలువైనది సూర్యకాంతి. ఆరోగ్య ప్రదాత సూర్యభగవానుడు మానవాళికి సూర్యకాంతి ద్వారా విటమిన్ డి ప్రసాదిస్తున్నాడు. ఆరోగ్యంతో బాటు మన ఇంటిలో నిత్యం వెలుతురు అవసరం. మీ యొక్క విద్యుత్ పరికరాలు ఆటంకం లేకుండా నిరంతరాయంగా పనిచేయడానికి ప్రభుత్వం మీద ఆధారపడకుండా సౌరశక్తిని ఉపయోగించి మీ ఇంటి వద్ద మీరే విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం మీకు నేరుగా ఇచ్చే సబ్సిడీని కూడా వినియోగించుకోవచ్చు. వాణిజ్య అవసరాలకు ప్రభుత్వం వసూలు చేస్తున్న ఛార్జీలలో సగం ధరకే మీకు మీ విద్యుత్ లభిస్తుంది.

విద్యుత్ ప్రాజెక్టులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుభవం, నైపుణ్యం కలిగి ఉండడమే కాకుండా అనేక ప్రాజెక్టులు విజయవంతంగా నిర్వహించిన ఎంఎస్ఎల్ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థతో విశాఖ సమాచారమ్ మార్కెటింగ్ ఒప్పందం చేసుకుంది. గ్రామ గ్రామాన విశాఖ సమాచారమ్ ప్రతినిధులు మీకు అందుబాటులో ఉండి 25 ఏళ్ల మన్నిక గల ఈ సొంత సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తారు. బ్యాంకు రుణ సౌకర్యం కూడా కలదు.

# 75 మంది పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘం ఆధ్వర్యంలో 75వ అజాధిక అమృత మహోత్సవ భాగంగా సుమారు రెండు లక్షల రూపాయలతో 75 మంది ఆర్యవైశ్య పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చార్టెడ్ అకౌంట్ బొగ్గారపు విశ్వేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు స్కాలర్షిప్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 75వ స్వాతంత్ర్యం దినోత్సవం వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఎంతోమంది త్యాగాల వల్ల భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని ఆయన తెలియజేశారు. ప్రతి విద్యార్థి కష్టపరి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు. విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఉద్యోగం, వ్యాపారం చేసుకునే అవగాహన వస్తుందని, దీని ద్వారా జీవితాంతం సుఖంగా జీవించొచ్చునని ఆయన తెలియజేశారు. తన సొంత నిధులతో కల్యాణ మండపం నిర్మిస్తున్న నుదురుపాటి తాతాజీని, స్వతంత్ర సమరయోధులు పోరాటంలో పాల్గొన్న వారు వారసులను ఆయన ఘనంగా సత్కరించారు. ముందుగా శ్రీ కన్యకపరమేశ్వరి అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ను ఆలయ వర్గాలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. అలయ కమిటీ సభ్యులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన తెలిపిన పలువురు నేతలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాలో మునగపాక పోలీస్ స్టేషన్ వద్ద సిపిఎం సిఐటియు నాయకులను అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అచ్చుతాపురంలో టైర్ల పరిశ్రమ ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ, సిపిఎంఅచ్చుతాపురం మండల కార్యదర్శి రొంగలి రాము, రైతు సంఘం నేత కర్రె అప్పారావు, మత్స్యకార నాయకులు సిహెచ్ అప్పారావులను మంగళవారం ముందస్తు అరెస్టు చేశారు. బ్రాండిక్స్ మహిళా కార్మికులకు న్యాయం చేయవలసిన ప్రభుత్వం అక్రమ అరెస్టుకు పాల్పడడం దుర్మార్గమని అన్నారు. కార్మిక చట్టాలను అమలు, మహిళా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# పాఠశాల సమస్యలను వెంటనే పరిష్కరించండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఆశ్రమ పాఠశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐ టి డి ఎ పి ఓ ఆర్. గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని దిగుమోదపుట్టు ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి ఆశ్రమ పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లకు రన్నింగ్ వాటర్ లేదని విద్యార్థులు దృష్టికి తీసుకొచ్చారు. వాటర్ సమస్య ను వెంటనే పరిష్కరించాలని ప్రధానోపాధ్యాయుడు, ఏ టి డబ్ల్యూ ఓ లను ఆదేశించారు. యాక్షన్ టేకెన్ రిపోర్టు సమర్పించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రాన్ని బోధించారు. విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని పేర్కొన్నారు. పాఠశాలలో డ్రాపవుట్లు ఎక్కువగా ఉన్నారని తగిన చర్యలు చేపట్టాలని గిరిజన సంక్షమశాఖ డిడిను ఆదేశించారు. అనంతరం తుంపాడ,చింతలవీది గ్రామ సచివాలయం లను తనిఖీ చేశారు. తుంపాడ వి ఆర్ ఓ ఎం. కొండమ్మ సక్రమంగా విధులకు హాజరు కాలేదని పరిశీలించి కావడం లేదనిక్రమ శిక్షణా చర్యలు తీసుకోవాలనిఎంపీడీఓకు సూచించారు. విలేజ్ సర్వేయర్ డిప్యూటేషన్ రద్దు చేయాలని సబ్ కలెక్టర్ను ఆదేశించారు. తుంపాడ 13వతేది నుండి హాజరు పట్టిక లో సంతకాలు చేయకుండా విధులకుపంచాయతీ కార్యదర్శి ఎన్. మత్త్య రాజు హాజరు కాలేదని తగిన చర్యలు తీసుకోవాలని ఎం.పి.డి. ఓ ని అదేశించారు.

# మెట్టుపల్లి సచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**విజయనగరం:** మండలంలోని మెట్టుపల్లి గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె ముందుగా అటెండెన్సు రిజిష్టర్లను, ఇతర రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై వాకబు చేశారు. కోవిడ్ వేక్సినేషన్, పిల్లలు, బాలింతలు, గర్భిణులకు టీకా కార్యక్రమంపై ఆరా తీశారు. గృహనిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఓటిఎస్‌పై ప్రశ్నించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా జరుగుతున్న పోషకాహార పంపిణీ, పాల సరఫరాపై ప్రశ్నించారు.

ఎఎన్ఎం, ఆశా వర్కర్లతో మాట్లాడారు. గ్రామానికి చెందిన గర్భిణిని రప్పించి, ఆమెతో మాట్లాడారు. ఆమెకు పోషకాహారం సక్రమంగా అందుతున్నదీ లేనిదీ, నెలవారీగా నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలపై ఆరా తీశారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి భోజనం చేసేలా చూడాలన్నారు. వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రశ్నించారు. అర్హులందరికీ సంక్షేమ కార్యక్రమాలను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో తాశీల్దార్ మామిడిపల్లి సురేష్ పాల్గొన్నారు.


ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు ప్రకటన నెం. ET-SRDCMO-WAP7-2022
టెండరు పేరు: ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలోని విశాఖపట్నం వద్ద WAP-7 టైపు 01 నెంబరు కొరకు లోకో మోటివ్(లు) పైన అయిదు (5) సంవత్సరాల కాలంనకు ప్రకటన
టెండరు విలువ: ₹ 80,136/-, బయానా: ₹ 8,600/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 1,180/-, పని పూర్తి చేయు కాలం: 5 సంవత్సరాలు.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 02.09.2022న 1100 గంటలకు
ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఏదైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, వాల్తేరు
PR-386/N/22-23


# రైతు, కౌలు రైతుల సంక్షేమానికి కృషి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** గతంలో ఎన్నడూలేని విధంగా రైతు, కౌలురైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని.. వీటితోనే రైతులు వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారని అయితే ఈ పథకాలు, కార్యక్రమాల అమలుకు సంబంధించి ప్రజాప్రతినిధులు కొన్ని సమస్యలు లేవనెత్తారని, వీటి సత్వర పరిష్కారానికి కృషిచేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమంబీ సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ జెడ్‌పీ కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జెడ్‌పీ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమంబీ సమాచార, పౌర సంబంధాలుబీ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ, కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ సీహెచ్ శ్రీధర్, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డిబీ ఎమ్మెల్సీలు చిక్కాల రామచంద్రరావు, తోట త్రిమూర్తులు, ఐ.వెంకటేశ్వరరావుబీ జగ్గంపేట, అనపర్తి, పిఠాపురం శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు, డా. సత్తిసూర్యనారాయణరెడ్డి, పెండెం దొరబాబుబీ జెడ్‌పీ ఉపాధ్యక్షులు బుర్రా అనుబాబు, మేరుగు పద్మలత, జెడ్‌పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. ఇటీవల వరదల వల్ల ఎదురైన సమస్యలు, పరిష్కారాలుబీ 2022, ఖరీఫ్‌కు సంబంధించి తక్షణం తీసుకోవాల్సిన చర్యలు, నీటిపారుదల, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు, రహదారుల అభివృద్ధి తదితర అజెండా అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఆయా శాఖలకు సంబంధించి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తమ ప్రాంత అంశాలను లేవనెత్తగా అధికారులు వివరాలు అందించారు. ఈ అంశాలపై భవిష్యత్ కార్యాచరణను వివరించారు.

సమస్యల పరిష్కారానికి ప్రణాళికాయుత చర్యలు: - ఈ సందర్భంగా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమల్లో సమస్యలను ప్రణాళికాయుతంగా పరిష్కరించాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. అదే విధంగా ఇటీవల వరదల సమయంలో కష్టించి పనిచేసి ప్రజలకు భరోసానిచ్చిన అధికార యంత్రాంగాన్ని అభినందిస్తూ చేసిన తీర్మానాన్ని సమావేశంలో ఆమోదించినట్లు వివరించారు. పేదల సంక్షేమం లక్ష్యంగా.. వారి కష్టాలను తీర్చడమే ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం కృషిచేస్తోందని.. అయితే అనుకోని విపత్తులు ఎదురైనప్పుడు వాటిని ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వ్యవస్థల సైన్యం ద్వారా సమాచారాన్ని సేకరించి, విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని, ప్రజావసరాలను తీర్చుతున్నామని మంత్రి వెల్లడించారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై సమావేశంలో కీలక చర్చ జరిగిందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆకాంక్షలకు అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రి పాలనలో మార్పులు తెచ్చారని.. ఎలాంటి పక్షపాతం లేకుండా, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ సచివాలయం, వాలంటీర్ వ్యవస్థల అవసరం ఏంటన్నది ఇటీవల సంభవించిన వరదల వంటి విపత్తులు సంభవించినప్పుడు అర్థమవుతుందని వివరించారు. దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖరరెడ్డి 2006 వరదల తర్వాత ఏటిగట్లను పటిష్టం చేయడం, ఇరిగేషన్, డ్రెయిన్ వ్యవస్థలను ఆధునికీకరించడం వంటి పనులు చేపట్టారని.. ఇదే స్ఫూర్తితో మరిన్ని ప్రణాళికలతో వరద ప్రభావాన్ని అడ్డుకునేందుకు చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. కౌలు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సీసీఆర్‌సీ కార్డులపై భూ యజమానులు, కౌలు రైతులకు అవగాహన కల్పించనున్నట్లు మంత్రి వేణుగోపాలకృష్ణ తెలిపారు.

జెడ్‌పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ 1986, 2006 తర్వాత ఇటీవల అతిపెద్దగా గోదావరికి 26 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని.. అయినా ఈ వరద ప్రభావాన్ని సమర్థం ఎదుర్కోగలిగామన్నా, పెద్దగా నష్టం లేకుండా చూశామన్నా అందుకు కారణంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తమ పాలనా కాలంలో చేపట్టిన పనులేనని పేర్కొన్నారు. ఇటీవల 15 రోజుల పాటు జిల్లా కలెక్టర్లు, అధికార యంత్రాంగం అహర్నిశలు కష్టించి, ప్రజలకు తోడ్పాటునందించారన్నారు. గౌరవ ముఖ్యమంత్రి కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారన్నారు. తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సాధారణ సభలో వ్యవసాయం, ఇరిగేషన్, రహదారులు, హౌసింగ్ వంటి కీలకమైన అంశాలపై కూలంకషంగా చర్చించి గౌరవ సభ్యులు లేవనేత్తిన సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని వేణుగోపాలరావు వెల్లడించారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జెడ్‌పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలను క్షుణ్నంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు కాకినాడ, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు డా. కృతికా శుక్లా, హిమాన్షు శుక్లాలు తెలిపారు. సమావేశంలో జెడ్‌పీటీసీలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# నిర్మాణ పనులను పరిశీలించిన 82వ వార్డు కార్పొరేటర్ సునీత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రహదారులు, కాలువల నిర్మాణ పనుల్లో ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా, ఆరోపణలకు తావు లేకుండా పక్కాగా చేపట్టాలని 82 వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి మందపాటి సునీత కోరారు. అనకాపల్లి జీవీఎంసీ 82 వ వార్డు విజయరామరాజుపేట మరిడిమాంబ కాలనీ నుంచి ఇమ్మానుయేల్ చర్చి మీదగా విజయా బ్యాంకు వరకు 34 లక్షల రూపాయలతో ప్రారంభమైన కాలువలు, రహదారుల నిర్మాణ పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పక్కాగా నిర్మాణాలు ఉంటే పది కాలాలపాటు ఆ పనులు నిలిచి ఉండడంతో పాటు అందరికీ ఉపయోగపడతాయన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు మాట్లాడుతూ నిర్మాణపనుల్లో ఎటువంటి అలక్ష్యం లేకుండా, నిర్మాణ సమయంలో స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జి రామ్మూర్తి, మాజీ కౌన్సిలర్ పలకా రాము, విజయ రామరాజుపేట అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఏ ఎస్ ఆర్ సత్యనారాయణ, గాంధీనగరం అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కొండూరు రవీంద్రనాథ్, వి శ్రీహరి రావు, బిఎల్ఎన్ శర్మ, జి శేషగిరిరావు, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు సుమిత్ర, సూర్యనారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడారి శ్రీనివాసరావు, పలకా వాసు, కోన ఉమా, నంబారి అప్పారావు, రాయవరపు జోగిరాజు, గంటా సముద్రాలు, మేడిశెట్టి గణేష్, డిబివిపి రాజు, డొంక సత్తిబాబు, సాయి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్ అవార్డు స్వీకరించిన రమణాజీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రోటరీ డిస్ట్రిక్ట్ 3020 తాలూకా 2020 21 సంవత్సరం విజయోత్సవం వేడుకలు విజయవాడలో బెంజ్ సర్కిల్ లోనున్న వేదిక ఫంక్షన్ హాల్ లో జరిగాయి .

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోటరీ ఇంటర్నేషనల్ డైరెక్టర్.టి. ఎస్ .సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్టేట్ గవర్నర్ గా 20 21 సంవత్సరం తాలూకా అవార్డుల నందు బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్ గా అనకాపల్లి రోటరీ క్లబ్ సభ్యులు రొటీన్ బుద్ధా రమణాజి బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్ గా రోటరీ గవర్నర్.రామారావు చేతుల మీదగా అవార్డు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి క్లబ్ సభ్యులు డాక్టర్ శేష కుమార్ క్లబ్ ప్రెసిడెంట్ సాన త్రినాథ్, పీ.డీ.జీ.ఎం జగదీశ్వర్ , పి డి జి శ్యాము మువ్వ , డీ.జీ .భాస్కర్ రావు .. దత్త సుబ్బారావు .. ఎం. వెంకటేశ్వరరావు , శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు గల అన్ని రోటరీ క్లబ్ లో నుండి అధిక సంఖ్యలో సభ్యులు హాజరవడం జరిగింది.

# లాక్ డౌన్ అంటే పారిపోతున్న చైనీయులు



లాక్ డౌన్.. కరోనా మహమ్మారి చేయబట్టి పనులున్నీ పక్కనపెట్టి దాదాపు ఐదారు నెలల పాటు జనాలు అంతా ఇంట్లో ఖాళీగా కూర్చున్నారు. నరకం చూశారు. ఇక కరోనా సోకిన వారు దాదాపు 15 రోజుల పాటు ఒకే గదిలో బయటకు రాకుండా చుక్కలు చూశారు.ఇప్పటికీ చాలా దేశాల్లో కరోనా ప్రభావం తగ్గగా.. చైనాలో మాత్రం విస్తరిస్తూనే ఉంది. మనలాగా ఫ్రీగా వదిలేయకుండా అక్కడ కరోనా వైరస్ సోకగానే ఆప్రాంతాన్ని ఇప్పటికీ లాక్ డౌన్ చేసేస్తున్నారు.

లాక్ డౌన్ అంటేనే చైనా ప్రజలు వద్దు మొర్రో అంటూ అధికారులపై ఫైర్ అవుతున్నారు. ఏ ఏరియాలో ఒక్క కేసు నమోదైనా ఆ ఏరియాను లాక్ డౌన్ పెట్టేస్తున్న తీరుపై అక్కడి ప్రజలు సోషల్ మీడియాలో మొత్తుకుంటున్నారు. ఇప్పుడు తాజాగా లాక్ డౌన్ అనగానే ఒక స్టోర్ లోంచి జనాలు సెక్యూరిటీ సిబ్బందిని తోసేసుకొని మరీ పారిపోయిన వీడియో ఒకటి వైరల్ గా మారింది.

కరోనా మహ్మమారికి పుట్టినిల్లు చైనాలోని వూహాన్. గతేడాది డిసెంబర్లో కరోనా వైరస్ వూహాన్లో ప్రబలింది. అక్కడి నుంచి క్రమంగా ప్రపంచంలోని అన్నిదేశాలకు పాకింది. కొన్నినెలలుగా వుహాన్లో లాక్డౌన్ విధించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. కొత్తగా కరోనా పాజిటివ్ కేసులు మాత్రం నమోదు కాలేదు. దీంతో రెండు నెలల తర్వాత ఆంక్షలు ఎత్తివేశారు.

చైనాలోని వూహాన్లో వైరస్ బయటపడిన తర్వాత పరిస్థితి దారుణంగా మారింది. జనవరిలో 11మిలియన్ల మందిని లాక్డౌన్ చేశారు. రోడ్లను మూసివేసి ఫెన్సింగ్ వేసి మరి వైరస్ను అదుపులోకి తీసుకొచ్చింది. అయితే వూహాన్ లో కఠిన లాక్ డౌన్ కు వ్యతిరేకంగా ప్రజలకు ప్రభుత్వ అధికారులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకుంది. ప్రజలు నిర్బంధించడంపై తిరుగుబాటు కూడా చనాలో చేశారు.

కరోనా లాక్ డౌన్ అంటేనే చైనీయులు వణికిపోతున్నారు. తాజాగా ఎంతగా విసిగిపోయారో తెలిపే వీడియో ఒకటి బయటకు వచ్చింది. అది సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. టిబెట్ నుంచి షాంగైకి వచ్చిన ఓ బాలుడికి కోవిడ్ పాజిటివ్ గా తేలింది. అతడు ఇటీవల ఐకియా స్టోర్ కు రాగా ఆ సమయంలో స్టోర్ లో 400 మంది ఉన్నారు.

దీంతో వైరస్ ట్రేసింగ్ లో భాగంగా స్టోర్ ను లాక్ డౌన్ చేస్తున్నట్లు అధికారులు ప్రకటించగానే.. లోపలున్న సిబ్బంది ప్రజలు సెక్యూరిటీ సిబ్బందిని తోసేసి మరీ బయటకు పరుగులు తీశారు.

# 21 మంది సభ్యులతో పూర్తిస్థాయి ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు

**అమరావతి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 21 మంది సభ్యులతో పూర్తిస్థాయి ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేసినట్లు దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'టీడీపీ ప్రభుత్వంలో కోట్లాది రూపాయల ఆస్తులు అన్యాక్రాంతం అయినా పట్టించుకోలేదు. కొన్ని మఠాలలో అక్రమాలు జరిగినా చర్యలు తీసుకోలేదు. ధార్మిక పరిషత్‌కి మాత్రమే ఆ అధికారం ఉంటుంది. దేవాదాయశాఖలో ధార్మిక పరిషత్ నిర్ణయాలే కీలకం. అందుకే 21 మందితో ధార్మిక పరిషత్‌ని ఏర్పాటు చేశాము. సీజీఎఫ్ కమిటీని పూర్తిస్థాయిలో నియమించాం. గతంలో నలుగురు మాత్రమే ఉన్నారు. అందులో మరో ముగ్గురిని చేర్చాం. కలికి కోదండరామిరెడ్డి, మలిరెడ్డి వెంకటపాపారావు, కర్రి భాస్కరరావులను సభ్యులుగా నియమించాం. హిందూ ధర్మ పరిరక్షణ కోసమే ఈ కమిటీలను నియమించాం.కనీసం గ్రామానికి ఒక దేవాలయానికి దూప, దీప నైవేద్యం పథకం అమలు చేసేలా చర్యలు తీసుకుంటాం. అన్ని జిల్లాల అధికారులకు దరఖాస్తులను పరిశీలించాలని కోరాం. దీని ద్వారా ప్రతి గ్రామంలో హిందూ దేవాలయలను పరిరక్షించే బాధ్యతను తీసుకున్నాం. ట్రిబ్యునల్ కేసులకు సంబంధించిన వెబ్‌సైట్‌ని ఏర్పాటు చేస్తున్నాం. దేవాలయాలకు 4లక్షల 9వేల ఎకరాల భూములున్నాయి. వాటిలో కొన్ని ఆక్రమణలో ఉన్నాయి. వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని' మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.

# దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**విజయవాడ, (పీఐబీ):** దక్షిణ మధ్య రైల్వేలో 76 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు భారత స్వాతంత్ర్యం 76 వ దినోత్సవ వేడుకలను ఈ రోజు 15 ఆగస్టు 2022 న దక్షిణ మధ్య రైల్వేలో ఘనంగా జరుపుకున్నారు . అదే సమయంలో మండలం అంతటా ' ఆజాదీకా అమృత్ మహొత్సవ ' సంబరాల ముగింపు కూడా జరిగింది . సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ( ఇంచార్జి ) శ్రీ అరుణ్ కుమార్ జైన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన స్వీకారం చేశారు . సీనియర్ రైల్వే అధికారులు , సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు కూడా వేడుకలలో పాల్గొన్నారు. అరుణ్ కుమార్ జైన్ తమ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో మన స్వాతంత్ర్యం ద్వారా సంక్రమించిన వారసత్వాన్ని ' ఆజాదీకా అమృత్ మహొత్సవ సందేశాన్ని చాటడానికి దక్షిణ మధ్య రైల్వే చేపట్టిన వివిధ కార్యక్రమాలను గురించి వివరించారు . స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని అమరులై చరిత్ర మరుగున పడిపోయిన వీరుల గాధలను వెలుగులోకి తేవడానికి ఎస్ సి ఆర్ జోన్లో ఉత్సవాల నిర్వహణ లక్ష్యమని , వారి త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యము సాధించాలన్న దేశవాసుల కల వాస్తవ రూపం దాల్చిందని అన్నారు . అంతేకాక స్వతంత్రం వచ్చిన 15 ఆగస్టు 1947 కు ముందు జరిగిన చారిత్రాత్మక ఘట్టాలను జ్ఞప్తికి తెచ్చుకోవడం కూడా దక్షిణ మధ్య రైల్వే చేపట్టిన కార్యక్రమాల ఉద్దేశమని అన్నారు . జనరల్ మేనేజర్ తమ ప్రసంగంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మండలం కనబరచిన అసమానమైన పనితీరు గురించి ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు . ఈ ఏడాది 2022 ఏప్రిల్ నుంచి జులై మధ్య కాలంలో ఎస్ సి ఆర్ స్థూల రెవెన్యూ వసూళ్లు రూ . 5909 కోట్లకు చేరాయని , ' ఇది గత సంవత్సరం కన్నా 43 % ఎక్కువని ఆయన వెల్లడించారు . అదే విధంగా మండలంలో సరుకుల రవాణా కూడా బాగా పెరిగిందని , 2022 ఏప్రిల్- జులై మధ్య కాలంలో 43.6 మిలియన్ టన్నుల సరుకుల రవాణా జరిగిందని , తద్వారా రూ .4048 కోట్ల రాబడి వచ్చిందని , ఇది గత సంవత్సరం కన్నా 20 % ఎక్కువని ఆయన తెలిపారు . అదే సమయంలో ప్రయాణీకులను తీసుకెళ్లడం కూడా భారీగా పెరిగిందని , ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో 78 మిలియన్ల ప్రయాణికులను తమ గమ్య స్థానాలకు చేరవేయడం ద్వారా రూ .1617 కోట్ల రెవెన్యూ వచ్చిందని , ఇది గత సంవత్సంరం మొదటి నాలుగు నెలల్లో వచ్చిన రెవెన్యూతో పోలిస్తే 175 % ఎక్కువని ఆయన తెలిపారు . అంతేకాక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జోన్ మార్గాల విద్యుదీకరణ పనులు చురుకుగా సాగాయని , 96 కిలోమీటర్ల రైలు మార్గం : విద్యుదీకరణ జరిగిందని , గుంతకల్ డివిజన్ పూర్తి విద్యుదీకరణ డివిజన్ అయ్యిందని ఆయన వెల్లడించారు . మౌలిక సదుపాయాలను గురించి ప్రస్తావిస్తూ మండలంలో పూర్తి కాకుండా మిగిలిపోయిన రైలు మార్గాలను పూర్తి చేయడానికి గట్టి కృషి జరిగించని , తద్వారా భద్రాచలం సత్తుపల్లి మధ్య కొత్త ప్రాజెక్టు మరియు విజయవాడ - గుడివాడ - మచిలీపట్నం - నిడదవోలు - నరసాపూర్ , గుడివాడ భీమవరం డబుల్ లైను ప్రాజెక్టు పూర్తయ్యాయని , అంతేకాకుండా కాజీపేట- బల్లార్షా సెక్షనులో బిసిగిరిషరీస్ మరియు ఉప్పల్ మధ్య మూడవ లైను పనులు కూడా పూర్తయ్యాయి . భద్రతా అంశాలను గురించి ఉద్ఘాటిస్తూ భారతీయ రైల్వేల దేశీయ స్వయంచాలక రైలు రక్షణ వ్యవస్థ కవచ్ ను : దక్షిణ మధ్య రైల్వేలోని 1,455 కిలోమీటర్ల నెట్వర్క్ కు విస్తరించడం జరిగిందని అన్నారు . రైల్వేలో యంత్రాల సహాయంతో ట్రాక్ నిర్వహణలో కూడా దక్షిణ రైల్వే మండలం ముందున్నదని ఆయన తెలిపారు . ఈ ఏడాది ఏప్రిల్లో జూలై మధ్య రైల్వే ట్రాక్ ల భద్రతను కాంట్రాక్టుల కోసం ఇటీవల ప్రవేశపెట్టిన ఈ వేలానికి భారీ స్పందన లభించిందని , దీని ద్వారా రూ . 77 కోట్ల విలువైన కాంట్రాక్టులను ఖరారు చేయడం జరిగిందని జి ఎం తెలిపారు . దానికి తోడుగా దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ దిశలో అనేక చర్యలు తీసుకోవడం: మౌలిక సదుపాయాలను గురించి ప్రస్తావిస్తూ మండలంలో పూర్తి కాకుండా మిగిలిపోయిన రైలు మార్గాలను పూర్తి



పటిష్టం చేయడానికి జోన్ వ్యాప్తంగా 5200 కిలోమీటర్ల మరియు పాయింట్లలో మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందనీ , ఈ ఆర్థిక సంవత్సరంలో రహదారులు , రైలు ప్రయాణీకుల భద్రతను పెంచడానికి 19 మనుష్యులు అజమాయిషీ చేసే లెవెల్ క్రాసింగ్ లను తొలగించడం జ ఆయన అన్నారు . సుఖవంతమైన , కాలానుగుణ , సౌకర్యావంతమైన ప్రయాణానికి ప్రయాణీకుల అవసరార్థం ప్రత్యేక రైళ్లను నడిపామని కూడా ఆయన తెలిపారు . ఎక్కువ మంది ప్రయాణీకులను చేరవేయడానికి వీలుగా నియమిత రైళ్ళకు 5385 అదనపు కోచ్ లను చేర్చడం జరిగిందని అన్నారు . ' ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి ' విధానం కింద ఉత్పత్తులను అమ్మడానికి , స్థానిక చేతివృత్తుల వారికీ , హస్తకళలకు అవకాశాలు కల్పించడానికి దక్షిణ మధ్య రైల్వే 474 స్టేషన్లను గుర్తించిందని కూడా ఆయన తెలిపారు . మండలంలో వాణిజ్య చేయడానికి గట్టి కృషి జరిగించని , తద్వారా భద్రాచలం సత్తుపల్లి మధ్య కొత్త ప్రాజెక్టు మరియు విజయవాడ- గుడివాడ మచిలీపట్నం - నిడదవోలు - సరసాపూర్ , గుడివాడ భీమవరం డబుల్ లైను ప్రాజెక్టు పూర్తయ్యాయని , అంతేకాకుండా కాజీపేట బల్లార్షా సెక్షనులో బిసిగిరిషరీఫ్ మరియు ఉప్పల్ మధ్య మూడవ లైను పనులు కూడా పూర్తయ్యాయి . భద్రత అంశాలను గురించి ఉద్ఘాటిస్తూ భారతీయ రైల్వేల దేశీయ స్వయంచాలక రైలు రక్షణ వ్యవస్థ కవచ్ ను దక్షిణ మధ్య రైల్వేలోని 1,455 కిలోమీటర్ల నెట్వర్క్ కు విస్తరించడం జరిగిందని అన్నారు . రైల్వేలో యంత్రాల సహాయంతో ట్రాక్ నిర్వహణలో కూడా దక్షిణ మధ్య రైల్వే మండలం ముందున్నదని ఆయన తెలిపారు . ఈ ఏడాది ఏప్రిల్లో జూలై మధ్య రైల్వే ట్రాక్ ల భద్రతను పటిష్టం చేయడానికి జోన్ వ్యాప్తంగా 5200 కిలోమీటర్ల మరియు 1789 పాయింట్లలో మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందని , ఈ ఆర్థిక సంవత్సరంలో రహదారులు , రైలు మార్గాల ప్రయాణీకుల భద్రతను పెంచడానికి 19 మనుష్యులు అజమాయిషీ చేసే లెవెల్ క్రాసింగ్ లను తొలగించడం జరిగిందని ఆయన అన్నారు . సుఖవంతమైన , కాలానుగుణ , సౌకర్యావంతమైన ప్రయాణానికి ప్రయాణీకుల అవసరార్థం 19 . ప్రత్యేక రైళ్లను నడిపామని కూడా ఆయన తెలిపారు . ఎక్కువ మంది ప్రయాణికులను చేరవేయడానికి వీలుగా నియమిత రైళ్ళకు 5385 అదనపు కోచ్ లను చేర్చడం జరిగిందని అన్నారు . ' ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి ' విధానం కింద ఉత్పత్తులను అమ్మడానికి , స్థానిక చేతివృత్తుల వారికీ , హస్తకళలకు అవకాశాలు కల్పించడానికి దక్షిణ మధ్య రైల్వే 474 స్టేషన్లను గుర్తించిందని కూడా ఆయన తెలిపారు . మండలంలో వాణిజ్య కాంట్రాక్టుల కోసం ఇటీవల ప్రవేశపెట్టిన ఈ వేలానికి భారీ స్పందన లభించిందని , దీని ద్వారా రూ .77 కోట్ల విలువైన 54 కాంట్రాక్టులను ఖరారు చేయడం జరిగిందని జి ఎం తెలిపారు . దానికి తోడుగా దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ దిశలో అనేక చర్యలు తీసుకోవడం . జరిగిందని అన్నారు . ఉద్యోగులకు , పింఛనుదారులకు వారి కుటుంబాలకు శ్రేష్టమైన ఆరోగ్య సౌకర్యాలు కల్పించడానికి ఆసుపత్రి పర్యవేక్షణ సమాచార వ్యవస్థ ( ఎచ్ ఎంఐ ఎస్ ) , యు ఎం.ఐడి కార్డులు మొదలగునవి ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు . 4 LTE2 53 % దక్షిణ మధ్య రైల్వే అధికారులు , ఉద్యోగుల బృందాన్ని శ్రీ అరుణ్ కుమార్ జైన్ ప్రశంసిస్తూ మండలం అంతటా పనిపట్ల సానుకూల ధోరణి కనబరిచే వాతావరణం నెలకొని ఉండటం తనకు గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు . దక్షిణ మధ్య రైల్వేకు కొత్త ఆర్థిక సంవత్సరం ఆశావహంగా ప్రారంభమైందని , ఈ శక్తి యుక్తులు రానున్న రోజుల్లో ఇనుమడించి మండలాన్ని విజయ శిఖరాలకు చేర్చగలదనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు . మనమందరం కలిసి ఉందాం , కలసి సాగుదాం , కలసి పనిచేద్దాం , ఉమ్మడిగా ఉత్తమ ఫలితాలను సాధిద్దాం . ఒక బృందంగా పనిచేసి దక్షిణ మధ్య రైల్వే ఖ్యాతిని గగన తీరాలకు చేరేందుకు కృషిచేద్దామని జనరల్ మేనేజర్ అన్నారు.

# ముఖ్యమంత్రిపై పవన్ కళ్యాణ్ విమర్శలు చేయడం తగదు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సొంతంగా ఎన్నికల్లో పోటీ చేయడానికి జనసేన పార్టీకి,పవన్ కళ్యాణ్ కి ఎప్పుడు స్వాతంత్రం వస్తుందో చెప్పాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు .ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై జనసేన అధినేత పవన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ వచ్చే ఎన్నికల్లో పార్టీకి 175 అసెంబ్లీ స్థానాలు 25 పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసే స్వాతంత్రం ఉందా మీకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. దేశమంతా స్వాతంత్ర వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో పవన్ కళ్యాణ్ రాజకీయ కామెంట్లను చేయడం సిగ్గుచేటుఅన్నారు.జనసేన



పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడుకి మేలు చేయడానికి ప్రయత్నిస్తున్నాడు తప్ప, రాష్ట్రానికి ఎటువంటి మేలు లేదు. ఒంటరిగా పోటీ చేసే స్వాతంత్రం లేని పవన్ కళ్యాణ్ స్వా తంత్రం గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున రాజకీయ కామెంట్లను చేయకూడదని తెలియని వారు రాజకీయాలు మాట్లాడు తున్నారు అన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల రోజున జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాను.అసలు తెలుగుదేశం పార్టీ నుండి జనసేన పార్టీకి స్వతంత్రం వచ్చిందా అని పవన్ కళ్యాణ్ ని సూటిగా ప్రశ్నిస్తున్నానని అమరావతి అన్నారు.ముఖ్యమంత్రి పరిపాలన రాష్ట్ర ప్రజల సంతోషాన్ని చూడలేక ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు.

# ఉపాధి అవకాశాలు అందించే స్థాయికి యువతరం ఎదగాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉపాధి అవకాశాలను సృష్టించే స్థాయికి రాష్ట్ర యువత ఎదగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ ఫార్మశీ కళాశాలలో పర్డు యూనివర్సిటీతో సంయుక్తంగా ఏర్పాటు చేసిన 'బేసిక్స్ ఆఫ్ ఐపిఆర్ అండ్ దెయిర్ కమర్షియలైజేషన్' సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలోచనలే పెట్టుబడిగా నేడు అవకాశాలను అందిపుచ్చుకోవడం జరుగుతోందన్నారు. విద్యార్థులకు జ్ఞానాన్ని అదించడం, విభిన్న అంతర్జా తీయ విశ్వవిద్యాలయాలతో సంయు క్తంగా పనిచేయడం జరుగుతోందన్నారు. ఏయూలో విధ్యార్థులకు ఉపయుక్తంగా టెక్, ఫార్మ ఇంకుబేషన్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2025 నాటికి 200 పేటెంట్‌లు సాధించడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఏయూలో ఐపిఆర్ చెయిర్ ఏర్పాటు చేసామని, రాష్ట్రానికి ఐపిఆర్ నోడల్ ఏజన్సీగా ఏయూ



నిలుస్తోందన్నారు. విద్యార్థులు పేటెంట్‌లకు దరఖాస్తు చేసే విధంగా అవసరమైన ప్రోత్సాహం, మార్గదర్శకం అందించడం జరుగుతోందన్నారు.

ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఫార్మ రంగంలో పేటెంట్ సాధించడం, వాటి ప్రాముఖ్యతను వివరించారు. సదస్సు కన్వీనర్ ఆచార్య కె.వి రమణ మూర్తి పర్డు యూనివర్సిటీతో ఏయూ చేసుకున్న అవగాహన ఒప్పందం, దీనిలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు.

పర్డు యూనివర్సిటీ ఐపి ప్రొటక్షన్ ప్రోసస్ డైరెక్టర్ డాక్టర్ శర్మ డి.హెచ్.ఆర్ మాట్లాడుతూ మేధో హక్కుల ప్రాముఖ్యత వివరించారు.

రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో ఏయూ చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను అందిస్తున్నాయన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, రూసా సమన్వయకర్త ఆచార్య కె.వెంకట రావు, ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం తదితరులు ప్రసంగించారు. అనంతరం వర్సిటీ తరపున డాక్టర్ శర్మను సత్కరించారు.


జనహిత మ్యాట్రిమోనీ

తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ,

(కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు)

విశాఖపట్నం-530003



తేది : 21-8-2022, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 400 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :

9393949345, 8074541283

9030841841 (సాయి గణేష్ : హైదరాబాద్)


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.